FOR ADS......
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :149 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ మంగళవారం- 20 - జనవరి - 2026

## విజయవాడ - హైదరాబాద్ హైవేపై భారీ రద్దీ..



సంక్రాంతి సెలవులు ముగించుకుని సొంతూర్ల నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలతో విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారి రద్దీగా మారింది. పోలీసులు భారీ వాహనాలను హనుమాన్ జంక్షన్ వద్ద నూజివీడు, మైలవరం మార్గం ద్వారా హైదరాబాద్ పంపిస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లా, జనవరి 19: సంక్రాంతి సెలవులు ముగిశాయి. పండగ కోసం సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు హైదరాబాద్??కు తిరుగు పయనమయ్యారు. దీంతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారి(చీఎ-65) వాహనాలతో రద్దీగా మారింది. ఎన్టీఆర్ జిల్లాలోని మిగతా..2లో

## నిమిషాల్లోనే ఎఫ్ఐఆర్, వారంలో వెయ్యి మంది బాధితులకు ఫోన్




సైబర్ నేరాల కేసుల్లో బాధితులకు త్వరిత న్యాయానికి చర్యలు

బాధితులకు త్వరిత న్యాయం కోసం హైదరాబాద్ పోలీసుల వినూత్న కార్యక్రమం

పది రోజుల్లో వెయ్యి మంది బాధితులకు సీ-మిత్ర భరోసా

హదరాబాద్: సైబర్ నేరాల్లో చిక్కుకున్న బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు హైదరాబాద్ పోలీసులు చేపట్టిన వినూత్న కార్యక్రమం 'సీ-మిత్ర' (సైబర్ మిత్ర) సత్ఫలితాలను ఇస్తోంది. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ఈ విధానం అమల్లోకి వచ్చిన కేవలం పది రోజుల్లోనే వందల మందికి భరోసానిచ్చింది. ఈ స్వల్ప వ్యవధిలో సీ-మిత్ర బృందం 1000 మంది బాధితులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంది. రోజుకు సగటున 100 ఫోన్ కాల్స్ చేస్తున్నారు. బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో 200 మందికి పక్కాగా ఫిర్యాదు డ్రాఫ్టులను మిగతా..2లో

## కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ



- సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో జాప్యం చేస్తున్నారన్న కేటీఆర్
- క్లస్టర్ కోసం పదేళ్లుగా పోరాడుతున్నామని వెల్లడి
- తెలంగాణ వస్త్ర పరిశ్రమకు సిరిసిల్ల గుండెకాయ లాంటిదన్న కేటీఆర్

## దావోస్ కు బయల్దేరిన రేవంత్ రెడ్డి

- దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్న రేవంత్
- పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ పర్యటన
- వనదేవతల దర్శనం పూర్తి చేసుకుని స్విట్జర్లాండ్ పయనం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు బయలుదేరారు. ఈ ఉదయం మేడారం వనదేవతల దర్శనం పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి... అక్కడి నుంచి నేరుగా హెలికాప్టర్?లో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి స్విట్జర్లాండ్?లోని దావోస్?కు బయల్దేరారు. ఐదు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి అంతర్జాతీయ స్థాయి సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను వివరించనున్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. తెలంగాణలో మౌలిక వసతులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మిగతా..2లో

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..

### తొందరపడి చిన్నవయసులో పెళ్లిళ్లు చేయవద్దు



'నల్లగొండ, : కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం.. మహిళలు స్వయం శక్తితో పైకి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 11.38 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు చెక్కులను అందజేశారు. మిగతా..2లో

## 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన...

### కీరవాణిని అభినందించిన బండి సంజయ్




- వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా రిపబ్లిక్ డే పరేడ్? ప్రత్యేక ప్రదర్శన
- సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి
- దేశవ్యాప్తంగా 2500 మంది కళాకారులతో భారీ కార్యక్రమం
- కీరవాణి కృషిని కొనియాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహణ

## హైవేకు 500మీటర్ల పరిధిలో మద్యం షాపులపై సుప్రీం కీలక ఆదేశాలు

- రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం
- రోడ్డు ప్రమాద మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు



ఢిల్లీ : జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో మద్యం షాపుల తొలగింపుపై సుప్రీం కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారులపైన ఉన్న వైన్ షాపులను తొలగించడం లేదా తరలించాలంటూ రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ , జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశించింది.

### రోడ్డు ప్రమాద మరణాలపై సుప్రీం ఆందోళన

హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైందేనని చెప్పిన సుప్రీం, కానీ తీర్పుపై సమగ్ర అధ్యయనం అవసరమని అభిప్రాయపడింది. రోడ్డు ప్రమాద మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు, నిజానికి చాలా మరణాలు జరిగాయని పేర్కొంది. మద్యం మత్తులో వాహనం నడపడం పెను ప్రమాదానికి దారి తీస్తుందని చెప్పింది. భవిష్యత్తులో మద్యం విధానాన్ని రూపొందించే క్రమంలో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. మిగతా..2లో

## ఆర్ఎస్ఎస్, బీజేపీ అధికారాన్ని కేంద్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయ్

కేరళ కాంగ్రెస్ ప్రకటించిన ప్రియదర్శిని సాహిత్య అవార్డును ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఎమ్ లీలావతికి ప్రదానం



ఢిల్లీ : ఆర్ఎస్ఎస్ , బీజేపీ అధికారాన్ని కేంద్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగ సవరణలు చేశాయన్నారు. వికేంద్రీకృత అధికారంపై కాంగ్రెస్ నమ్మకానికి అది ఉదాహరణ అని తెలిపారు. కేరళ కొచ్చిలో మహాపంచాయత్ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ స్థానిక సంస్థల సభ్యులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కూడా పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడం అంటే అట్టడుగు స్థాయిలో వికేంద్రీకృత పాలనను రక్షించడమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశంలో ప్రభుత్వం ఏం చేసినా ప్రజలు మౌనంగా ఉండే సంస్కృతి పెరిగిపోతోందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు మౌనంగా ఉంటేనే జాతీయ ఆస్తులను కొందరుమిగతా..2లో

## 25న రథసప్తమి - తిరుమలలో ఏడు వాహనాలపై భక్తులను కటాక్షించనున్న మలయప్పస్వామి



- రథసప్తమిని పురస్కరించుకుని కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు
- ఒకేరోజు ఏడు వాహనాలపై మలయప్పస్వామి దర్శనం

అమరావతి : సూర్యజయంతి సందర్భంగా ఈనెల 25వ తేదీన తిరుమలలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరుగనున్నాయి.

## జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణ పనులకు అనుమతులు

- జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణ పనులకు అనుమతులు..
- జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణ పనులకు అనుమతులు: మంత్రి ఉత్తమ్




హుజూర్ నగర్: జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణ పనులకు అనుమతులు.. హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 5 ఎత్తిపోతల పథకాలకు రూ. 628.78 కోట్ల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే 1,58,300 ఎకరాలకు సమృద్ధిగా రైతులకు సాగు నీరు అందుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ??. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. 5 ప్రాజెక్టల నిర్మాణానికి గాను గతంలో రూ. 447 కోట్లతో ప్రణాళికలు రూపొందించగా.. కాలక్రమంలో పెరిగిన ఆయకట్టుకు అనుగుణంగా ఆ మొత్తం రూ. 628.78 కోట్లకు పెరిగిందని ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారికంగా విడుదల చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలోని జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకాల విస్తరణ పనులకు పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు అయ్యాయని తెలిపారు. జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణతో పాటు ఆర్-9మరమ్మతులకు, ఎన్.ఎస్.ఎల్.బి.సి లైనింగ్ తదితర పనులకు, హుజూర్ నగర్,కోదాడ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పునరుద్ధరణ పనులకు కుడా అనుమతులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు.

దర్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. రూ .50 లక్షల నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని..

వీటన్నింటికి నీటిపారుదల శాఖ సవరించిన అంచనాలకు ఆదివారం సాయంత్రం భూపాలపల్లి

## వైసీపీని చిత్తుగా ఓడిస్తాం ఎంపీ అప్పలనాయుడు



- స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ఘోర ఓటమి తప్పదన్న అప్పలనాయుడు
- ఐదేళ్లలో జగన్ చేయలేదని 16 నెలల్లో చంద్రబాబు చేశారని వ్యాఖ్య
- చంద్రబాబుపై వైసీపీ, బీఆరచవతీతీచస్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపాటు

అమరావతి : ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం తప్పదని విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

మొదటి పేజీ తరువాయి

## స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం చంద్రబాబు బృందం భేటీ

మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే కుదిరిన ఇండియా- (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, ఉద్యోగాలు, ఆవిష్కరణల పరంగా ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని మంత్రి లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ఏపీకి స్విస్ పెట్టుబడులు రావడానికి మార్గాన్ని సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ అధికారాన్ని కేంద్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయ్

పెద్ద వ్యాపారులు నియంత్రించగలరని బీజేపీ కూడా కోరుకుంటోందని రాహుల్ ఆరోపించారు. ప్రజలు మౌనం వీడి ఎన్నికల ద్వారా మాట్లాడాలని సూచించారు. "73వ, 74వ రాజ్యాంగ సవరణ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే అని మీరు గుర్తుంచుకోవాలి. ఒక పౌరుడికి ఒకే ఓటు అనేది రాజ్యాంగానికి పునాది. ప్రతీ ఒక్క పౌరుడికి మన పరిపాలనలో తన గొంతు వినిపించాలనేది రాజ్యాంగం ఆలోచన. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్న వ్యత్యాసం మీరు కొద్దిగా లోతుగా చూస్తే అర్థమౌతుంది. వారు అధికారాన్ని కేంద్రీకరించడం వైపు నిలబడతారు. కాంగ్రెస్ అధికారాన్ని వికేంద్రీకరించడానికి మద్దతు ఇస్తుందని మీకు తెలుస్తుంది. వారు దేశ ప్రజల నుంచి సమ్మతిని కోరుకుంటారు కానీ దేశ ప్రజల గొంతు వినడానికి ఇష్టపడరు."

**రాహుల్ గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత**

అంతకుముందు కేరళ కాంగ్రెస్ ప్రకటించిన ప్రియదర్శిని సాహిత్య అవార్డును ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఎమ్ లీలావతికి ప్రదానం చేశారు రాహుల్. కలమస్సెరిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ , ప్రజలు వారి అభిప్రాయాలు, భావాలను వ్యక్తపరిచి వాటి కోసం పోరాడినప్పుడే గొప్ప దేశాలు నిర్మితమవుతాయన్నారు. కానీ ప్రజలు తాము నమ్మిన విషయాన్ని బయటకు చెప్పే ధైర్యం లేదని చెప్పారు. "దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలను గమనిస్తే అందరూ ఏదో ఒకదాన్ని విశ్వసిస్తున్నారు. కానీ, వారు నమ్మే విషయాన్ని బయటకు చెప్పే ధైర్యం లేదు. గొప్ప దేశాలు మౌనంతో నిర్మాణం కాలేవు. ప్రజలు వారి అభిప్రాయాలు, భావాలను వ్యక్తపరిచి వాటి కోసం పోరాడినప్పుడే గొప్ప దేశాలు, గొప్ప ప్రజలు నిర్మితమవుతాయి. ప్రస్తుత మౌన సంస్కృతిలో నాకు దక్కాల్సింది లభిస్తున్నంత కాలం ఏమి జరిగినా పర్వాలేదనే దురాశ భావన ఇమిడి ఉంది. ప్రజలు అవమానాలు, హత్యలకు గురవడాన్ని చూస్తున్నాను. " అని రాహుల్ గాంధీ అన్నారు.

## విజయవాడ - హైదరాబాద్ హైవేపై భారీ రద్దీ..

ఇబ్రహీంపట్నం వద్ద వాహన రద్దీ నెలకొనడంతో.. వాహనాలు క్యూ కట్టాయి. ఈ మేరకు పోలీసులు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. భారీ వాహనాలను హనుమాన్ జంక్షన్ వద్ద నూజివీడు, మైలవరం మార్గం ద్వారా హైదరాబాద్ వైపు మళ్లిస్తున్నారు. దీని వల్ల మెయిన్ హైవేలో రద్దీ కొంత మేర తగ్గే అవకాశం ఉంది. కాగా.. సంక్రాంతి పండుగ కోసం స్వగ్రామాలకు వెళ్లే సమయంలోనూ ఈ రహదారిపై భారీ రద్దీ నెలకొన్న విషయం తెలిసిందే. హైదరాబాద్ నుంచి ఏపీ వైపు వెళ్లే వాహనాలతో పంతంగి, చౌటుప్పల్ టోల్ గేట్ల వద్ద రద్దీ కారణంగా వాహనాలు ఆలస్యంగా నడిచాయి. ఇప్పుడు సొంతూళ్ల నుంచి హైదరాబాద్‌కు తిరిగొచ్చే సందర్భంలో రద్దీ మరింత పెరిగింది. ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, కంచికచర్ల వంటి చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు అదనపు సిబ్బందిని, డైవర్షన్లు అమలుచేసి సాఫీగా ప్రయాణం కొనసాగేలా చర్యలు చేపట్టారు. అలాగే ప్రయాణికులు ఓపికగా ఉండాలని, రద్దీ ఎక్కువగా ఉన్న చోట్ల వేగం తగ్గించి, సురక్షితంగా ప్రయాణం చేయాలని సూచిస్తున్నారు.

## కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ

హైదరాబాద్: సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరులో కేంద్ర ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, తెలంగాణపై ఉద్దేశపూర్వక వివక్షేనని లేఖలో ఆయన ఆరోపించారు. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ కావాలన్న డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, దీనిపై పదేళ్లుగా నిరంతరం పోరాడుతున్నామని గుర్తు చేశారు. కేంద్ర బృందాలే అన్ని అర్హతలు ఉన్నాయని నిర్ధారించినా ఫైళ్లను పక్కన పెట్టడమేంటని ప్రశ్నించారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయ లాంటిదని, ఈ ప్రాంతం 30 వేలకు పైగా పవర్ లూమ్స్‌తో వేలాది కుటుంబాల జీవనాధారమని కేటీఆర్ తెలిపారు. తక్కువ సామర్థ్యం ఉన్న ప్రాంతాలకు క్లస్టర్లు ఇచ్చి, సిరిసిల్లను విస్మరించడం ప్రాంతీయ వివక్షకు నిదర్శనమన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవసరమైన భూమి, విద్యుత్, నీరు, అనుమతులు అన్నీ సిద్ధం చేసిందని గుర్తుచేశారు. 'మేక్ ఇన్ ఇండియా' అంటూ నినాదాలు ఇచ్చే కేంద్రం, నిజంగా సామర్థ్యం ఉన్న సిరిసిల్లకు మద్దతు ఇవ్వకపోవడం ద్వంద్వ నీతేనన్నారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను ప్రకటించి పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన... కీరవాణిని అభినందించిన బండి సంజయ్

హైదరాబాద్: ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్? కోసం కీరవాణి స్వరాలు సమకూర్చడం ఒక చరిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు. వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2,500 మంది కళాకారులతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తుండడం నిజంగా అద్భుతమని బండి సంజయ్ కొనియాడారు. సంగీతం, జాతీయ స్ఫూర్తి, ప్రతిష్ఠ అన్నీ కలగలిసిన ఈ కార్యక్రమం దేశానికి ఒక చారిత్రక నివాళి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్?లో భాగంగా, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రదర్శన జరగనుంది. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చిన 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,500 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొననుండగా, దీనికి కీరవాణి సంగీతాన్ని సమకూర్చారు. ఈ అరుదైన అవకాశంపై కీరవాణి కూడా స్పందించారు. "వందేమాతరం! చరిత్రాత్మక గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా, జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్?కు సంగీతం సమకూర్చే గౌరవం నాకు దక్కింది. ఇది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. దేశ స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలి" అని ఆయన తన సోషల్ మీడియాలో తెలిపారు. ఈ అపురూప ఘట్టం కోసం దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## దావోస్ కు బయల్దేరిన రేవంత్ రెడ్డి

వ్యాపారానికి అనుకూల వాతావరణాన్ని గ్లోబల్ ఇన్వెస్టర్లకు వివరించనున్నారు. ఈ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారు. మేడారం అమ్మవార్ల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ విదేశీ పర్యటన తెలంగాణకు కొత్త పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు తీసుకువస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## వైసీపీని చిత్తుగా ఓడిస్తాం: ఎంపీ అప్పలనాయుడు

జోస్యం చెప్పారు. వార్డ్ మెంబర్ నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు కూటమి అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని, వైసీపీని చిత్తుగా ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం 16 నెలల్లోనే చేసి చూపించారని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్లు లాంటివని, తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని తెలిపారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయాలా? వద్దా? అనే విషయంపై పార్టీ అధిష్ఠానం తగిన నిర్ణయం తీసుకుంటుందని అప్పలనాయుడు చెప్పారు.

## రాజకీయాల్లోకి ఎంట్రీ, వీధి కుక్కల అంశాలపై రేణు దేశాయ్ ఏమన్నారంటే?

తనకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని ప్రముఖ సినీ నటి రేణు దేశాయ్ స్పష్టం చేశారు. హైదరాబాద్?లోని ప్రెస్ క్లబ్?లో ప్రముఖ యాంకర్ రష్మితో కలిసి ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయాల్లోకి వస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆమె పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె వీధి కుక్కలను చంపడంపై తీవ్రంగా స్పందించారు. ఒక కుక్క కరిస్తే వందల కుక్కలను నిర్దాక్షిణ్యంగా చంపేస్తున్నారని, మరి ఒక్క మగాడు అత్యాచారానికి పాల్పడితే అందరు మగాళ్లు రేపిస్టులు, హంతకులు అవుతారా? అని ఆమె ప్రశ్నించారు. కుక్క కాటు కారణంగా మనిషి చనిపోతే స్పందించే వ్యవస్థలు రోడ్డు ప్రమాదాలు, హత్యలు, అత్యాచారాలపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సమాజంలో చిన్నారులపై అత్యాచారాలు జరిగినప్పుడు ఎవరూ స్పందించడం లేదని మండిపడ్డారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో ఒక గ్రామ పంచాయతీ సర్పంచ్ వందల కుక్కలను చంపడమేమిటని ప్రశ్నించారు. కుక్క, ఆవు, గేదె, పిల్లి, కోతి ఇవన్నీ ప్రాణులు కాదా అని నిలదీశారు. వీధి కుక్కల సంఖ్య పెరగడానికి కారణం మన చుట్టూ ఉన్న అపరిశుభ్ర పరిస్థితులేనని వెల్లడించారు. కుక్కలు పెరగడానికి గల అపరిశుభ్ర పరిస్థితులపై ఎవరూ ఆలోచన చేయడం లేదని అన్నారు. నిద్ర లేచిన దగ్గరి నుంచి కాలభైరవుడిని పూజిస్తారని, మరోవైపు కుక్కలను చంపుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కరు అత్యాచారానికి పాల్పడితే మగవాళ్లందరినీ జైల్లో పెట్టడం లేదు కదా అన్నారు. తాను ఇంత గట్టిగా మాట్లాడినందుకు తనను జైల్లో పెట్టుకుంటే పెట్టుకోవచ్చని అన్నారు. వాహనాలు ఢీకొట్టడం వల్ల రోజుకు వందల సంఖ్యలో కుక్కలు గాయపడుతున్నాయని, అవి ఎవరి వద్దకు వెళ్లి

# హైవేకు 500మీటర్ల పరిధిలో మద్యం షాపులపై సుప్రీం కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

2025 నవంబర్ 24న రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రామ్ స్వరూప్ యాదవ్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.

**ప్రజా భద్రతా సమస్యగా మిగిలిపోయాయన్న సుప్రీం**

ఈ సమస్య చాలా సున్నితమైనదని, పరిష్కారం కోసం కొన్ని విధానపర నిర్ణయాలను అమలు చేయాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు పేర్కొంది. మద్యం వినియోగం, హైవేలపై ప్రమాదాలతో ముడిపడి ఉన్న మరణాలు ఒక ప్రధాన ప్రజా భద్రతా సమస్యగా మిగిలిపోయాయని ధర్మాసనం అభిప్రాయపడింది. దీని పరిష్కారానికి సమగ్ర విధానపర నిర్ణయం అవసరమని చెప్పింది.

**రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలపై స్టే**

మరోవైపు హైకోర్టు ఉత్తర్వును అమలు చేయడానికి అనుమతిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదించారు. ఏ పక్షానికి ఎటువంటి అవకాశం ఇవ్వకుండానే ఈ ఉత్తర్వును జారీ చేశారని పిటిషనర్ తరపున న్యాయవాది కోర్టుకు చెప్పారు. ఈ క్రమంలోనే రాజస్థాన్ ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అనేక నగరాలు, పట్టణాలు జాతీయ లేదా రాష్ట్ర రహదారులపై మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు. 500 మీటర్ల నియమాన్ని పూర్తిగా అమలు చేయడం వల్ల పెద్ద పట్టణ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు తొలగిపోతాయని కోర్టుకు తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో ఎలాంటి మద్యం దుకాణాలు ఉండకూడదని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించిందని గుర్తు చేశారు. అయితే ఈ రహదారులు నగరాలు, పట్టణాల గుండా వెళ్లే చోట ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. ఈ క్రమంలోనే మున్సిపల్ పరిధిలో మద్యం దుకాణాలపై అలాంటి నిషేధం ఉండదని ఆ ఉత్తర్వులపై తర్వాత స్పష్టత ఇచ్చారని వివరించారు. ఈ ఉత్తర్వు అమలులో ఆచరణాత్మక ఇబ్బందులను లేవనెత్తిన ఆయన, దానిని నిలిపివేయాలని పిటిషన్‌కు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలోనే రెండు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది.

రెండు నెలల్లో తొలగించాలని రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలు

అంతకుముందు హైవేలను లిక్కర్ ఫ్రెండ్లీ కారిడార్‌లుగా మార్చారంటూ రాజస్థాన్ ప్రభుత్వాన్ని హైకోర్టు విమర్శించింది. రోడ్డు ప్రమాద మరణాలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో ఉన్న 1,102 మద్యం దుకాణాలను తొలగించడం లేదా మరో చోటుకు తరలించాలని ఆదేశించింది. మున్సిపల్, స్థానిక సంస్థలు లేదా చట్టబద్ధమైన అభివృద్ధి సంస్థల పరిధిలోకి వచ్చినా రాకపోయినా, రెండు నెలల్లోగా తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పింది. ఇంకా ప్రయాణికులకు కనిపించే విధంగా రహదారులపై మద్యం అమ్మకాలను ప్రోత్సహించే ఎలాంటి సైన్‌బోర్డులు, హోర్డింగ్‌లు లేదా ప్రకటనలు ఉండకూడదని స్పష్టం చేసింది.

## 25న రథసప్తమి - తిరుమలలో ఏడు వాహనాలపై భక్తులను కటాక్షించనున్న మలయప్పస్వామి

మొదటి పేజీ తరువాయి

ఒకేరోజు ఏడు వాహనాలపై మలయప్పస్వామి దర్శనమిస్తుండటంతో ఈ వేడుకను ఒక్కరోజు బ్రహ్మోత్సవంగా కూడా పిలుస్తుంటారు. ఈ ఏడాది రథసప్తమి ఆదివారం రావడంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు వస్తారనే అంచనాతో టీటీడీ విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోంది. స్వామి వారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు.

**వాహన సేవల వివరాలు:**

తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటలు: సూర్యప్రభ వాహనం ఉదయం 9 నుంచి 10 గంటలు: చిన్నశేష వాహనం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటలు: గరుడ వాహనం మధ్యాహ్నం 1 నుంచి 2 గంటలు: హనుమంత వాహనం 2 నుంచి 3 గంటలు: చక్రస్నానం సాయంత్రం 4 నుంచి 5 గంటలు: కల్పవృక్ష వాహనం 6 నుంచి రాత్రి 7 గంటలు: సర్వభూపాల వాహనం 8 నుంచి 9 గంటలు: చంద్రప్రభ వాహనం ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు: రథసప్తమిని పురస్కరించుకుని కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేశారు. సుప్రభాతం, తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. ఎన్ఆర్ఐలు, చంటిబిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశారు. తిరుపతిలో ఈ నెల 24 నుంచి 26 వరకు స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు జారీ చేయరు. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు, బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న సిఫార్సు లేఖలు స్వీకరించరు. రథ సప్తమి ప్రత్యేకత: సూర్యరథానికి కూర్చిన ఏడు గుర్రాలు ఏడు వారాలకు, పన్నెండు చక్రాలు పన్నెండు రాశులకు సంకేతాలు. సూర్యుడి పేరుతో ప్రారంభమయ్యేది భానువారం. శనివారంతో వారాంతమవుతుంది. మేషం నుంచి మీనం దాకా పన్నెండు రాశుల్ని పూర్తి చేయడానికి, సూర్యరథానికి ఒక ఏడాది పడుతుందంటారు. ఒకే సూర్యుడు పన్నెండు రూపాలు, పన్నెండు పేర్లతో ప్రకాశించడాన్ని ఆ విరాట్ పురుషుడి నేత్రావధాన ప్రభావంగా పరిగణిస్తారు. వేదవాక్యాన్ని అనుసరించి- ఉత్తరాయణం పుణ్యకాలంలా, ఆ సూర్యకాంతిలో జీవితం సాగడం మహాభాగ్యంగా వర్ణిస్తారు. ఉత్తరాయణ పుణ్యకాలం కోసమే భీష్మాచార్యులు అంపశయ్యపై ఎదురుచూశారు. రథ సప్తమి నుంచి వాతావరణంలో మార్పు: రథ సప్తమి నుంచి వాతావరణంలో మార్పు కనిపిస్తుంది. ఉష్ణోగ్రత క్రమంగా పెరుగుతుంది. ఉగాది నాటికి ప్రకృతి కాంతి సొగసులు సంతరించుకుంటుంది. పంటల పండుగ సంక్రాంతి తరవాత అవతరించే రథం పండుగ ఇది. రథ సప్తమినాడు ముంగిట్లో రథం ముగ్గులు సుందరంగా కనిపిస్తాయి. ఆ ముగ్గుల నడుమ పిడకలు వేసి, సూర్యభగవానుడికి ప్రియమైన పాయసం వండుతారు. పిడకలపైన పాలు పొంగించడాన్ని "సిరుల పొంగు"కు సంకేతంగా భావిస్తారు. అప్పటికే రైతులు ధాన్య రాశులను ఇళ్లకు చేర్చి ఉంటారు. ఉదయాన్నే ఇంటిల్లిపాదీ స్నానాలు ముగిస్తారు. గాయత్రీ జపం, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్య సహస్రం వంటి స్తోత్ర పాఠాలు వల్లిస్తూ పూజలు చేస్తుంటారు. జీవరాశికి ఉత్తేజాన్ని ప్రసాదించేది



సూర్యుడు: జీవరాశికి ప్రాణశక్తిని, ఉత్తేజాన్ని ప్రసాదించేది సూర్యుడు. సూర్యుడు జ్ఞానమండలం అని సూర్యమండలాష్టకమ్ చెబుతుంది. 'జయాయ జయ భద్రాయ' అంటుంది ఆదిత్య హృదయం. శరీరయాత్రలో జీవుడు చేసే కర్మలన్నింటికీ సాక్షీభూతుడు సూర్యుడు. బాహ్యప్రపంచాన్ని వెలిగించడంతో పాటు, అంతరంగంలో ఆవరించిన అజ్ఞాన అంధకారాన్ని తొలగించే జ్ఞానదీపం రవి బింబం. ప్రత్యక్ష దైవంగా సూర్యుణ్ని ఆరాధిస్తే పరబ్రహ్మ సాక్షాత్కారం కలుగుతుందని సాధకుల ప్రగాఢ నమ్మకం. అందుకే సూర్యుడు సూర్యనారాయణ స్వామిగా రథ సప్తమినాడు పూజలందుకుంటున్నాడు. సూర్యుడి దేవాలయాల్లో కోణార్క్, విరించి నారాయణ క్షేత్రాలు (ఒడిశా); మొధేరా (గుజరాత్) ప్రఖ్యాతమైనవి. విదేశాల్లోనూ సూర్యారాధన సాగుతోంది. అందుకు చైనా, జపాన్, ఈజిప్టులు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..

మొదటి పేజీ తరువాయి

అంతేకాక ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటివరకు 265 కోట్ల మంది ఉచిత బస్సులో ప్రయాణం చేసినట్లు చెప్పారు.

మెప్మా మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ.. 286 సంఘాలకు రూ. 95.50 లక్షలు అందజేత

తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం..

సమాజంలో పేద వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. నల్గొండ సమీపంలోని ఎస్ఎల్బీసీ వద్ద 5 కోట్ల రూపాయలతో రెండు ఎకరాల విస్తీర్ణంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని, రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలతో పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తుండగా, ప్రభుత్వమే స్థలం, రుణాలు మంజూరు చేసి రైస్ మిల్లులు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరంలోపు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇన్నలు ఇస్తామని, ఇంకా ఎవరైనా స్థలం కలిగి ఉంటే తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. పిల్లలను బాగా చదివించుకోవాలని, చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని, ఎవరైనా



ఆర్థిక స్తోమత లేక పెద్ద పెద్ద చదువులు చదివించలేకపోతే తనను సంప్రదిస్తే సహకారం అందిస్తానని తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి సర్పంచులే మూలస్తంభాలు: ఎమ్మెల్యే

మహిళలను కోటీశ్వరులను చేసే వరకు వారి వెంటే ఉంటాం..

ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టుగూడా పాఠశాలను 13 కోట్ల రూపాయలతో ప్రైవేట్ పాఠశాలలకు మించి అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నామని, త్వరలోనే ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఐటిపాములలో 50 లక్షల రూపాయలు వెచ్చించి 50 మంది మహిళలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయించామని, దాని ద్వారా వారు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేసే వరకు వారి వెంటే ఉంటామని మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు తోపాటు, వారి అభ్యున్నతికి కుటుంబాల తోడ్పాటుకు అనేక కార్యక్రమాల అమలు చేస్తున్నదని తెలిపారు. ఆర్థికంగా వారు నిలదొక్కునేందుకు వడ్డీ లేని రుణాలను ఇస్తున్నదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2023- 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 2872 స్వయం సహాయక సంఘాల మహిళలకు 11.38 కోట్ల రూపాయలు చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ వార్డు మెంబర్ గడ్డివాము దగ్ధం..?

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు..

నల్గొండ పట్టణంలో సుమారు 5 కోట్ల రూపాయలను స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నాలుగు మున్సిపాలిటీలలో ఇందిరమ్మ చీరల పంపిణీ సైతం చేపట్టడం జరిగిందని, సోమ, మంగళవారం వరకు వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు లక్ష్యాన్ని మించి 165 శాతం బ్యాంక్ రుణాలు అందించడం జరిగిందని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి మాట్లాడారు. కాగా పట్టణ స్థాయి స్లం ఫెడరేషన్ అధ్యక్షురాలు జయమ్మ, లావణ్య మాట్లాడారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూడి రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిమిషాల్లోనే ఎఫ్ఐఆర్, వారంలో వెయ్యి మంది బాధితులకు ఫోన్

మొదటి పేజీ తరువాయి

సిద్ధం చేసి పంపింది. వారి నుంచి సంతకం చేసిన ప్రతులు అందగానే ఎక్కడా జాప్యం లేకుండా 100కి పైగా ఎఫ్ఐఆర్ లను నమోదు చేశారు. గంటల తరబడి స్టేషన్లలో పనిలేకుండా, నిమిషాల్లోనే వర్చువల్ గా పోలీసులు స్పందిస్తుండటం, ఎఫ్ఐఆర్ కాపీలు నేరుగా మొబైల్‌కే వస్తుండటంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొబైల్ కు ఎఫ్ఐఆర్ కాపీ : సైబర్ నేర బాధితులు 1930 నంబరుకు, జాతీయ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. ఆ వెంటనే 'సీ-మిత్ర' బృందం రంగంలోకి దిగుతుంది. బాధితులకు ఫోన్ చేసి పూర్తి వివరాలు ఆరా తీసి, ఏఐ టెక్నాలజీతో లీగల్ అంశాలతో కూడిన పక్కా ఫిర్యాదు డ్రాఫ్ట్‌ను సిద్ధం చేసి వాట్సాప్ లేదా మెయిల్‌కు పంపిస్తారు. బాధితులు ఆ ఫిర్యాదును ప్రింట్ తీసుకొని, సంతకం చేసి బషీర్‌బాగ్ సైబర్ క్రైమ్ స్టేషన్‌కు కొరియర్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. ఆ కాపీ అందగానే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఆ వివరాలను బాధితుల మొబైల్‌కే మెసేజ్ రూపంలో పంపిస్తున్నారు. సీ-మిత్ర సేవలను వేగంగా బాధితులకు అందించేందుకు 24 మందితో కూడిన ప్రత్యేక బృందాన్ని సైబర్ క్రైం విభాగం ఏర్పాటు చేసింది. రెండు షిఫ్ట్ ల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ 'వర్చువల్ హెల్ప్‌డెస్క్' బాధితులకు అందుబాటులో ఉంటుంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ నేర బాధితులకు ఇబ్బందులు కలగకుండా సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమం సీ-మిత్రను జనవరి 9 వ తేదీన నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. "సాధారణంగా మోసపోయామన్న బాధలో ఉన్నవారు పోలీస్ స్టేషన్‌కు రావాలంటేనే భయపడతారు. కానీ, మేమే స్వయంగా ఫోన్ చేసి 'భయపడకండి, మీకు న్యాయం చేయడానికి మేమున్నాం' అని చెప్పగానే వారి గొంతులో కనిపించే ధైర్యం వెలకట్టలేనిది. ఒకప్పుడు స్టేషన్ కు రావాలంటే ఆలోచించే సామాన్యుడికి, పోలీసులకు మధ్య 'సీ-మిత్ర' ఒక బలమైన వారధిలా నిలిచింది. నేను ప్రతి రోజు 20 మంది బాధితులకు ఫోన్ చేస్తా. ఒక సోదరిలా వారి సమస్యను విని, ఇంటి నుంచే ఫిర్యాదు తీసుకుంటున్నప్పుడు బాధితులు చూపిస్తున్న కృతజ్ఞత మా బాధ్యతను మరింత పెంచుతోంది" -దీక్షిత, మహిళా కానిస్టేబుల్ మంచి స్పందన వస్తోంది : టెక్నాలజీని, మానవతా దృక్పథాన్ని జోడించి హైదరాబాద్ పోలీస్ సృష్టిస్తున్న ఈ డిజిటల్ విప్లవంలో ప్రజలకు ఇంత వేగంగా సేవలందిస్తున్నందుకు తమకు చాలా గర్వంగా ఉందని మహిళా కానిస్టేబుల్ పృథ్వీక తెలిపారు. గతంలో సైబర్ మోసం జరిగితే ఫిర్యాదు ఎలా రాయాలి? ఏ సెక్షన్లు వర్తిస్తాయి? అని తెలియక




బాధితులు సతమతమయ్యేవారని చెప్పారు. కానీ సీ-మిత్రతో ఆ ఇబ్బందులు ఇప్పుడు లేవని పేర్కొన్నారు. బాధితుల నుంచి మంచి స్పందన వస్తోందని, ఫోన్ చేసి వివరాలు అడగానే సానుకూలంగా స్పందించి అన్ని వివరాలు తెలియజేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో హైదరాబాద్ లో ఒక్క సైబర్ బాధితుడు కూడా లేకుండా చేసి సీ-మిత్ర బంద్ అయ్యే విధంగా తామంతా పనిచేస్తున్నామని తెలిపారు.

## జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం విస్తరణ పనులకు అనుమతులు

జిల్లా మేడారంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదించిందని ఆయన తెలిపారు. ఈ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మొదట సాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించి అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి రూపొందించిన ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతులు లభించడం సంతృప్తినిచ్చిందని ఆయన చెప్పారు.వాస్తవానికి 173 కోట్ల అంచనాతో 5,650 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించబడిన జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకానికి 2022 లో ప్రణాళికలు రూపొందించమని అయితే ఆయకట్టును 10,000 ఎకరాలకు విస్తరించాలన్న ప్రతిపాదనలు ముందుకు రావడంతో రైతాంగం ఆకాంక్షమేరకు 173 కోట్ల అంచనా వ్యయాన్ని 292.98 కోట్లకు పెంచాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఆ పెరిగిన మొత్తానికి రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదం లభించింది అన్నారు.

అక్కడి రైతాంగం నుండి వస్తున్న అభ్యర్థనలను

మొదట అనుకున్నట్లుగా జాన్ పహాడ్ బ్రాంచ్ కెనాల్ 19.90 కిలోమీటర్ వద్ద నీటిని ఎత్తిపోతల ద్వారా టెయిల్ ఎండ్ ప్రాంతాల్లో సాగునీటి కొరతతో ఇబ్బంది పడుతున్న జాన్ పహాడ్,ఆలింగాపురం,బొత్తలపాలెం,కోమటికుంట,గుండ్లపహాడ్,గుండె బోయినగూడెం,మిగడంపాడు తండా,చెరువు తండా, రాఘవాపురం గ్రామాలకు చెందిన 5,650 ఎకరాలకు సాగు నీరు అందడంతో పాటు ఆరు చిన్ననీటి పారుదల ట్యాంక్ లకు ప్రయోజనం జరిగేదని ఆయన వివరించారు. అలాగే అక్కడి రైతాంగం నుండి వస్తున్న అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని అదనంగా మరో 4,350 ఎకరాలు కలిపి మొత్తం 10వేల ఎకరాలకు ఈ ఎత్తిపోతల పథకం విస్తరించడంతో అంచనాలను సవరించాల్సి వచ్చిందన్నారు.అదనంగా పెరిగిన 4,350 ఎకరాల ఆయకట్టు పరిధిలో యల్లాపురం, సజ్జాపురం, పాలకవీడు, నాగిరెడ్డి గూడెం, హనుమయ్యాగూడెంలతో పాటు గుడుగుంట్లపాలెంలు ఉన్నాయి. వీటితో పాటు మరో 3 చిన్నతరహా నీటిపారుదల ట్యాంక్ లకు లబ్ధి చేకూరనుందని ఆయన తెలిపారు.

స్కూల్ బస్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు..

ఫ్రెషర్ మెయిన్ లేవుట్ పనులు వేగవంతం

ఇప్పటికే పంప్ హౌజ్ నిర్మాణంతో పాటు ఫ్రెషర్ మెయిన్ లేవుట్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని 2026 ఖరీఫ్ నాటికి పూర్తి చేసేందుకు గాను యుద్ధప్రాతిపదికన పనులు సాగుతున్నాయన్నారు.అదే విధంగా జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకంతో పాటు పాలనపరమైన అనుమతులు పొందిన ఎన్.ఎస్.పి ఎడమ ప్రధాన కాలువ పై ప్రతిపాదించిన ఆర్-9 ఎత్తిపోతల పథకం ద్వారా ప్రస్తుతం 1500 ఎకరాలు ఉండగా అదనంగా మరో 800 ఎకరాల ఆయకట్టును కలిపి మొత్తం 2300 ఎకరాల సాగునీరు అందించేందుకుగాను అనుమతులు పొందనన్నారు. దీని ద్వారా కోదాడ నియోజకవర్గ పరిధిలోని బరఖాత్ గూడెం,కృష్ణానగర్,ఆకుపాముల లతో పాటు రామాపురం,ఇకేపెట్ తండా గ్రామాల రైతాంగానికి సమృద్ధిగా సాగునీరు లభిస్తుందన్నారు.

'తొందరపడి చిన్నవయసులో పెళ్లిళ్లు చేయవద్దు': మంత్రి కోమటిరెడ్డి

ఇతర పునరుద్ధరణ పనులకు 29.02 కోట్లు

అదే విదంగా హుజుర్ నగర్,కోదాడ నియోజకవర్గల

# సంపాదకీయం

## జాషువా అడుగుజాడల్లో మధురకవి మల్లవరపు

కవి హృదయానికి అనివార్యంగా అమ్మతనం ఉండాలి. అమ్మ బలవర్ధకమూ జీర్ణయోగ్యమైన ఆహారాన్ని మాత్రమే బిడ్డకు అందించినట్లుగా కవి కూడా సమాజానికి అవసరమైన తాత్త్వికస్ఫూర్తిని పాఠకవిధేయంగా కవిత్వంలో ప్రబోధించాలి. వేమన నుండి గద్దర్ వరకూ అనేకమంది మహాకవులు ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించి సాహిత్యానికి సమున్నత విలువనూ విస్తృతినీ సమకూర్చారు. ఇదే ఎరుకతో జాషువా లాంటి కవులు పద్యకవిత్వాన్ని మరోమలుపు తిప్పారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో జాషువా మార్గంలో మడమ తిప్పకుండా పయనించిన సాహితీమూర్తుల్లో విశిష్టకవి మల్లవరపు జాన్. జాన్ పేరు ఈ తరం వచన కవులకు పరిచయం లేకపోవచ్చు. దివాకర్ల వెంకటావధాని, విశ్వనాథ సత్యనారాయణ, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, కరుణశ్రీ, సినారె, బోయి భీమన్న, కొలకలూరి ఇనాక్, నాగభైరవ కోటేశ్వరరావు, బేతవోలు రామబ్రహ్మం వంటి సుప్రసిద్ధ కవి పండితులకు మాత్రం నులివెచ్చని రాగిముద్ద లాంటి ఆయన పద్యకవిత్వం పరమ ఇష్టం. "తేనెలూరు తెల్గు తీరు గనుంగొన కోర్కె వొడమువారు" మల్లవరపు జాన్ కావ్యాలను పరిశీలించమని తుమ్మల సీతారామమూర్తి రసహృదయులకు పిలుపునిచ్చాడు. "జాన్ పద్యం మాధుర్యగుణ భూయిష్ఠమైన"దని 'అతుకుల బ్రతుకులు' కావ్య పీఠికలో దాశరథి కితాబిచ్చాడు. 'మధురకవి'గా ప్రఖ్యాతిగాంచిన మల్లవరపు జాన్ 1927 జనవరి 22న ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఒంగోలు తాలూకా చీమకుర్తిలో దావీదు, రత్నమ్మ దంపతులకు జన్మించాడు. "చెప్పులు కుట్టి జీవనము సేయు కుటుంబము నందు బుట్టి, చిన్నప్పటి నుండి శారద పదార్చన జేసితి" అని ఈ కవి చెప్పుకున్నట్లుగానే అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, కఠోర కృషితో జ్ఞానార్జన చేసి, ఉద్దండ పండితులను ఢీకొని, ప్రభావశీలమైన పద్యకవిగా జాన్ రాణించాడు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన జాన్ తర్వాత ప్రథమశ్రేణి తెలుగు పండితుడై వందలాదిమంది శిష్యులకు భాషా సాహిత్యాను బోధించి, ఉత్తమ గురువుగా ప్రకాశంజిల్లాలో పేరు గాంచాడు. ప్రారంభ దశలో ముత్యాల సరాల శైలిలో గేయ కవిత్వం రాశాడు. ఒంగోలులోని శఠగోపనాచార్యుని సహకారంతో సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాలను, పంచకావ్యాలను అధ్యయనం చేసి, పద్యకవిత్వం వైపు కలం సారించాడు. పౌరాణిక పద్య నాటకాల ప్రభావంతో క్రైస్తవ ఇతివృత్తం నేపథ్యంలో జాన్ రాసిన 'సాంసన్ డెలీల' (1967) పద్యనాటకం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చింది. 'విశ్వప్రకాశం' (1973), 'అతుకుల బ్రతుకులు' (1981), 'కాంతిరేఖలు' (1987), 'సూక్తిశతకం', 'సరసవినోదిని' (1991), 'చిరస్మరణీయులు' (1993), 'భావ విపంచి' (1996), 'పుణ్య పురుషుడు' (2005) వంటి ఖండకావ్యాలతో, కృతులతో మల్లవరపు జాన్ ఆధునిక పద్య కవిత్వంలో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నాడు. మైసూరు తదితర విశ్వవిద్యాలయాల్లో జాన్ రచనలు పాఠ్య గ్రంథాలుగా ఉండటం అరుదైన విషయం. అవిద్య, పేదరికం, మద్యపానం, అధిక జనాభా, కుటుంబ నియంత్రణ, అవినీతి, లంచగొండితనం, వరకట్నం, మహిళాభ్యుదయం, దళితుల సంక్షేమం, కులనిర్మూలన, దేశభక్తి లాంటి అంశాలపట్ల ప్రజల్లో సదావగాహన కల్పించడానికి కవిత్వం ద్వారా జాన్ కృషి చేశాడు. అభ్యుదయ కవితా ప్రభంజనం తీరం దాటుతున్న సాహిత్య సందర్భంలో కవిగా రంగప్రవేశం చేసిన మల్లవరపు జాన్, అస్తిత్వ ఉద్యమాలు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్న సందర్భంలో కన్ను మూశాడు (2006 ఆగస్ట్ 12). ఈ నాలుగు దశాబ్దాల్లో సాగిన సామాజిక ఉద్యమాల మౌలిక ఆశయాలను ప్రతిభావంతంగా జాన్ అక్షరబద్ధం చేశాడు. "పనులు జేయకుండ పంచభక్ష్యములను/ తేరగా భుజించి తిరుగువారు/ కష్టజీవి సొమ్ము కాజేయు గజదొంగల"ని అభ్యుదయ కవిలా గర్జించాడు. "సామ్రాజ్యవాదుల సాహచర్యంబున, స్వార్థ జీవనుల హస్తములజిక్కి" మాతృదేశం విలవిలలాడుతుందని జాతీయోద్యమ కవిలా ఆవేదన చెందాడు. సంప్రదాయ ఛందోబంధోబస్తుల రహదారుల్లో ప్రయాణం చేస్తూనే, ఆధునిక దృష్టితో నిరాడంబరమైన శిల్పచాతుర్యంతో ప్రజాకవిత్వాన్ని సృజించి, జాన్ సమకాలీన పద్యకవులకు ఆదర్శంగా నిలిచాడు అస్తిత్వ ఉద్యమాల నేపథ్యంతో వెలువడే వర్తమాన సాహిత్యానికి జాన్ కవిత్వం సరికొత్త ఉత్తేజాన్ని అందిస్తుంది. అసమ సమాజ దుర్నీతిని, మతరాజకీయాల పెనుప్రమాదాలను మల్లవరపు జాన్ తీవ్రంగా వ్యతిరేకించాడు. రామ జన్మభూమి, బాబ్రీ మసీదు గొడవల నెత్తురు మడుగుల్లో బ్రతుకు దుంపతెగుతుందని" బాధపడుతూనే "ఓమన్న, ఆమెన్ నన్న, రహీమన్న పదాలు సన్నిహిత తుల్యార్థ/ స్తోమము" లని ('భావ విపంచి') మతసామరస్యాన్ని ప్రబోధించాడు. "హరిపదాల బుట్టి అరుగుదెంచిన గంగ/ పాప జనుల శుద్ధి పరచుచుండ/ అజుని పాదజనితు లస్పృశ్యులెట్లైరి?" అని పౌరాణిక దృష్టితోనే కులవ్యవస్థ కుటిలత్వాన్ని ప్రశ్నించాడు. విష్ణుపాదాల నుండి పుట్టిన గంగ పవిత్రమైనదైతే, బ్రహ్మ పాదాల నుండి జనించినట్లు చెప్పబడుతున్న అతిశూద్రులైన దళితులు అంటరానివారు ఎందుకయ్యారని తర్కబద్ధంగా జాన్ వాదించాడు. "పురుషులతో సమానంగా సర్వకార్యములు నెరపిడి శక్తియుక్తులు నేర్చిన" ఆధునిక స్త్రీలను అణచివేయడం సభ్యసమాజానికి సిగ్గుచేటు అన్నాడు. పద్యకవుల్లో మృగ్యమైన అంతర్జాతీయ రాజకీయస్పృహ జాన్ కవిత్వంలో దర్శనమిస్తుంది. కువైట్‌ను కబళించిన అమెరికా ఆధిపత్యం, గల్ఫ్ యుద్ధాల దుష్ప్రభావం లాంటి అంశాలను తన పద్యాల్లో అక్షరబద్ధం చేశాడు. అమెరికా యుద్ధోన్మాదాన్ని నిరసిస్తూ "ఒక సద్దాము పట్టగా సకలోర్వీ నాశనముసల్పుట తగునా? ఐక్య రాజ్యపున్ సమితి ప్రపంచ శాంతికై సత్వరయత్నము చేయదేలకో?" అని ఆక్షేపించాడు.

# మంచి నీళ్లే తాగుతున్నామా?



ఇటీవల కొత్త ఏడాది సంబరాల నడుమ చోటుచేసుకున్న జల కాలుష్య దుర్ఘటనలు కలకలం రేపాయి. దేశంలో అత్యంత శుభ్రమైన నగరంగా రికార్డులకెక్కిన ఇండోర్‌లో తాగునీరు కలుషితమై పలువురు మరణించారు. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో కలుషిత తాగునీటితో దాదాపు వంద మంది టైఫాయిడ్ బారినపడ్డారు. భారతీయ సిలికాన్ వ్యాలీగా ప్రసిద్ధిపొందిన బెంగళూరులో తాగునీరు మురుగు వాసన వస్తోందని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మరి, ఇలాంటి సమస్యలకు పరిష్కారమేంటి? జల కాలుష్యం కారణంగా ప్రాణనష్టం సంభవించడం తరహా దుర్ఘటనల్లో బాధితులకు వెంటనే నష్టపరిహారం ప్రకటించడం ద్వారా ఆదుకునే ప్రయత్నాలు మంచివే. అయితే, సమస్య అంతటితో తీరిపోదు. శాశ్వత పరిష్కారాల్ని గుర్తించాలి. రాజకీయాలకు తావులేకుండా, స్థిమితంగా ఆలోచించి పరిష్కారాలు వెదకాలి. వివిధ జాతీయ తాగునీటి కార్యక్రమాల్లో లోపాలేమైనా ఉన్నాయా అనేది తరచి చూసుకోవాలి. వాటి పరిష్కారానికి పటిష్ఠ చర్యలు తీసుకోవాలి. కలుషిత నీటితో మరెవరి ప్రాణాలూ పోకుండా జాగ్రత్త పడాలి. ముఖ్యంగా కేంద్ర బడ్జెట్‌లో రూ.67వేల కోట్లు కేటాయించిన జల్ జీవన్ మిషన్ సఫలం కావాలంటే ఇలాంటి లోపాలను పరిహరించాలి. వాటికి బాధ్యులైన అధికారులు, సాంకేతిక సిబ్బందిని కోర్టులో విచారించి శిక్షలు వేయించాలి. మరోవైపు, వేసవిలో తాగునీటికి డిమాండ్ పెరిగి, సరఫరా తగ్గే అవకాశాలున్నాయి. అందుకని ఇప్పటి నుంచే పట్టణ తాగునీటి సరఫరా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. ఈ మేరకు దీన్ని కేంద్ర ప్రభుత్వం ముందుగానే గుర్తించి వివిధ జిల్లాల్లో కాలువలు, చెరువుల పునరుద్ధరణ, సంరక్షణ పనులను ఉపాధి పథకం కింద చేపట్టాలని ఆదేశించింది.

### వాతావరణ మార్పుల ప్రభావం

దేశ జనాభాలో సగంమందికి 2030నాటికి శుభ్రమైన తాగునీటికి కొరత ఏర్పడుతుందని నీతి ఆయోగ్ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ మార్పులు, కాలుష్యం నీటి సరఫరాను కుదించివేస్తూ కలుషిత జలాలకు కారణమవుతున్నాయి. 2025-26లో దేశంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవగా, హిమాలయ ప్రాంతంలో హిమానీ నదాలు కరిగిపోతూ, మంచు కురవడం తగ్గిపోయింది. హిమాచల్, ఉత్తరాఖండ్‌లలో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు హిమపాతం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితులకు వాతావరణ మార్పులే కారణంగా నిలుస్తున్నాయి. నదుల్లోకి పట్టణాల మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు చేరిపోతున్నాయి. నదుల్లో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరిగిపోతున్నాయి. నదీ తీరాలు ఆక్రమణకు గురవుతున్నాయి. పారిశ్రామిక స్థాయిలో వ్యవసాయం, వరి, చెరకు సాగుకు భారీ సబ్సిడీల వల్ల వర్షాభావ ప్రాంతాల్లో సైతం పంటల కోసం భూగర్భ జలాలను తోడివేయడం మితిమీరింది. ఫలితంగా భూగర్భ జలమట్టాలు లోలోతులకు దిగిపోతున్నాయి. దీనివల్ల భూమి కుంగిపోతోంది. ఇలా దుర్వినియోగం, కాలుష్యం, వాతావరణ మార్పులు వంటివన్నీ కలగలిసి జల వనరులు హరించుకుపోవడానికి కారణమవుతున్నాయి. మరోవైపు సాగు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకూ నీటి కొరత ఏర్పడుతోంది. ఇంటింటికీ కొళాయిల ద్వారా నీటి సరఫరా, నదుల అనుసంధానం వంటివి తాత్కాలిక పరిష్కారాలే తప్ప శుభ్రమైన తాగునీటి సరఫరాకు భరోసా ఇచ్చే మార్గాలు కావు. ప్రభుత్వం సరఫరా చేసే పైపులైన్ల ద్వారా కూడా కలుషిత జలం ఇళ్లకు చేరి ప్రజలను అనారోగ్యంపాలు చేస్తోందని తాజా ప్రమాదాలు చాటి చెబుతున్నాయి. ఇక సరికొత్త పంథా చేపట్టక తప్పదు. అదే నీటి సరఫరాకూ గాంధేయ గ్రామ స్వరాజ్య సిద్ధాంతాన్ని వర్తింపజేయడం. ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న కేంద్రీకరణ, ప్రైవేటీకరణ మార్గాల బదులు వికేంద్రిత సాముదాయిక జల నిర్వహణ పద్ధతులను చేపట్టాలి. ఇందుకు ఆధునిక సాంకేతికతలను ఉపయోగించాలి. ప్రజల చేతికే జలస్వరాజ్యం బాధ్యతలను అప్పగించి శుభ్రమైన తాగునీటికి భరోసా సాధించాలి. స్థానిక జలవనరుల రక్షణ, వాననీటి సంరక్షణకు ఉద్దేశించిన ప్రభుత్వ పథకాల అమలు బాధ్యతను గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి. ఆ పథకాలకు కేటాయించిన నిధులను వెచ్చించి, ఆశించిన ఫలితాలను సాధించే బాధ్యతనూ అప్పగించాలి. కొన్ని గ్రామాలు కలిసి సాముదాయిక జలాశయాలను ఏర్పాటు చేసుకుని, వాన నీటిని సంరక్షించుకునేలా ప్రేరణ అందించాలి. అంటే జల నిర్వహణ బాధ్యతను స్థానిక స్వపరిపాలన సంస్థలకు అప్పగించాలి. భూగర్భ జలాల పునరుద్ధరణను గ్రామాల చేతికే ఇవ్వాలి. మట్టికట్టలు పోయడం, వాన నీటిని నేలలోకి ఇంకించి భూగర్భ జలాలను పునరుద్ధరించాలి. జిల్లా స్థాయిలో పట్టణాలు, బ్లాకులను అనుసంధానించి ఉపరితల, భూగర్భ జల సంరక్షణ బాధ్యతను అప్పగించాలి. ఇలా జిల్లాల్లో తాగునీటి లభ్యత ఉండేలా చూడాలి. గ్రామాల స్థాయిలోనే నీటి నాణ్యతను సంరక్షించాలి. కలుషిత జలాల వల్ల వ్యాధులు విరుచుకుపడినా, నీటి కాలుష్యం ఏర్పడినా స్థానికులను మొబైల్ ఫోన్ల ద్వారా వెంటనే హెచ్చరించి, నివారణ మార్గాలను తెలిపే ఏర్పాట్లు చేయాలి.

### నీటి నిర్వహణే కీలకం

మన సంస్కృతి ప్రకృతిని ఆరాధిస్తుంది. ప్రజాస్వామ్య లక్షణం మన నాగరికతలోనే ఉంది. ఈ లక్షణాలను ఆధారంగా చేసుకుని జల స్వరాజ్యం సాధించాలి. పూడుకుపోయిన కుంటలు, చెరువులను యుద్ధప్రాతిపదికపై పునరుద్ధరించాలి. ఆయకట్టు ప్రాంతాల్లో అడవులు పెంచి సహజసిద్ధమైన రీతిలో నీటి వనరులను పునరుద్ధరించాలి. పొలాలను అమితంగా నీటిని తాగే పరిస్థితి నుంచి నీటిని ఇముడ్చుకునే స్థాయికి చేర్చేలా చర్యలు తీసుకోవాలి. సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించి పొలాలను కూడా నీటి సంరక్షణలో అంతర్భాగంగా మార్చాలి. నగరాలన్నీ తప్పనిసరిగా వాన నీటి సంరక్షణ విధానాలు రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలి. కాంక్రీటు అరణ్యాల్లా మారిన మన నగరాల్లో కురిసిన వాన నేరుగా డ్రైనేజీల్లోకి పారుతోంది. వాన నీటిని భూగర్భంలోకి ఇంకించి, నీటి సంరక్షణ సాధించాలి. జల సంరక్షణ విషయంలో కలిసికట్టుగా కృషి చేయాలి. మన సంస్కృతీ ప్రబోధాన్ని పాటించి జల వనరులను కాపాడుకోవాలి. భారీ నీటిపారుదల ప్రాజెక్టులకన్నా, గ్రామస్థాయిలో నీటి కుంటలు, చెరువుల సంరక్షణ, సామూదాయిక నీటి నిర్వహణే ప్రస్తుతావసరం.

# సీపీఐ 100 ఏళ్ల ప్రస్థానం..

భారతదేశ రాజకీయ చరిత్రలో కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాల గొంతుగా నిలిచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ). 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన ఈ పార్టీ 2025 డిసెంబర్26తో 100 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటుంది. ఇది కేవలం ఒక రాజకీయ పార్టీ చరిత్ర మాత్రమే కాదు, భారతదేశ ప్రజా ఉద్యమాల చరిత్ర. సీపీఐ 100 ఏళ్లు అంటే అధికారం కోసం చేసిన ప్రయాణం కాదు, ప్రజల కోసం చేసిన త్యాగాల చరిత్ర. రైతు, కార్మికుడు, పేదవాడు సంతోషంగా జీవించే సమాజం కోసం సీపీఐ నడిచిన ఈ శతాబ్ది ప్రస్థానం భారత ప్రజాస్వామ్యానికి ఒక అమూల్యమైన అధ్యాయం.

### రష్యా విప్లవ ప్రభావంతో...

బ్రిటిష్ వలస పాలన కాలంలో దేశమంతా పేదరికం, దోపిడీ, అన్యాయం రాజ్యమేలుతున్న సమయంలో, రష్యా విప్లవ ప్రభావంతో ప్రేరణ పొందిన భారత విప్లవకారులు 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐని స్థాపించారు. వలస పాలనకు వ్యతిరేకంగా, కార్మికరైతు హక్కుల కోసం ఒక శక్తివంతమైన వేదికగా సీపీఐ అవతరించింది. సీపీఐ శ్రేణులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. కార్మిక సమ్మెలు, రైతాంగ ఉద్యమాలు, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడం... ఈ పోరాటాల్లో అనేక మంది కమ్యూనిస్టులు జైళ్ల పాలయ్యారు, ప్రాణాలు కూడా కోల్పోయారు. స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో సీపీఐ పాత్రను విస్మరించలేం.

### ప్రజా ఉద్యమాల శతాబ్ది

స్వాతంత్ర్యానంతరం ప్రజల పక్షాన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సీపీఐ తన పోరాటాన్ని ఆపలేదు. దేశంలో వివిధ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు, రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, గిరిజనులు, యువజనులు, విద్యార్థులకు అండగా ఉండి పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ. భూసంస్కరణలు, కార్మిక హక్కులు, కనీస వేతనాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ, విద్య, ఆరోగ్య రంగాలపై ప్రభుత్వ బాధ్యత వంటి అంశాలపై నిరంతరం ఉద్యమాలు చేసింది. కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర వంటి రాష్ట్రాల్లో వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడి



ప్రజాపాలనకు దిశానిర్దేశం చేశాయి.

### తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర

ఫాసిస్టు ధోరణులు, నియంతృత్వ పాలనలకు వ్యతిరేకంగా సీపీఐ ఎప్పుడూ నిలబడింది. మాట స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ హక్కు, లౌకికత్వం, సమాఖ్య వ్యవస్థను కాపాడేందుకు సీపీఐ కీలక పాత్ర పోషించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందున్న పార్టీ సీపీఐ. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ స్థాయిలో ఉద్యమం చేసిన పార్టీ సీపీఐ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైల్ రోకోలు, పాదయాత్రలు నిర్వహించి ప్రజల్లో ఉద్యమ చైతన్యం తీసుకువచ్చి అరెస్టులకు, కేసులకు భయపడకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది సీపీఐ. 100 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ప్రజా విజయాలు సాధించినప్పటికీ, మారుతున్న కార్పొరేట్ రాజకీయ పరిస్థితులను అధిగమిస్తూ ప్రజల మధ్య ఉండి పోరాటాలు నిర్వహిస్తున్నది సీపీఐ. ప్రైవేటీకరణ, కార్పొరేట్ శక్తుల ప్రభావం, మత రాజకీయాల పెరుగుదల వంటి అంశాలు తిప్పికొడుతూ సమ సమాజ స్థాపన కోసం కృషి చేస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూన్నది. భవిష్యత్ భారతదేశానికి సీపీఐనే ప్రత్యామ్నాయం.

# పెన్షనర్లకు ఏదీ దిక్కు?

ఆశలు ఆవిరయ్యాయి. కలలు కల్లలయ్యాయి. వర్తమానమే కాదు, భవిష్యత్తు కూడా అంధకారమని అర్థమవుతున్నది. బాధ్యతలు రోజురోజుకూ బరువెక్కుతున్నాయి. ఆరోగ్యం అనుక్షణం హెచ్చరిస్తున్నది. జీవితంపై విరక్తి కలుగుతున్న పరిస్థితి నెలకొన్నది. మోసపోయి ఘోష పడుతున్నామన్న ఆవేదన. కనుచూపు మేరలో ఆశాకిరణం కనపడడం లేదు. ఇన్నాళ్ల నిస్వార్థ సేవకు ప్రతిఫలం ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు నిలదీస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు. తాము వేసిన ఒక్కొక్క ఓటు తమ జీవితాలను కోలుకోకుండా దెబ్బ తీసింది అన్న ఆవేదన పెన్షనర్లను వేధిస్తున్నది. చేసిన తప్పును సరిదిద్దుకోలేని పరిస్థితి వారిది. ఇంకా ఎంతకాలం ఈ నిరీక్షణ? ఎదురుచూపులు ఎండమావులేనా అనే భయం వెన్నాడుతోంది. అవును 61 ఏండ్ల వయసు తరువాత పదవీ విరమణ చెందిన ఉద్యోగులు వారికి రావాల్సిన బకాయిల గురించి చెందుతున్న ఆందోళన వర్ణనాతీతం. ధర్నాలు చేస్తే ప్రభుత్వం అరెస్టులకు దిగుతున్నది. విజ్ఞాపనలు బుట్ట దాఖలవుతున్నాయి. ప్రాతినిధ్యాలు పని చేయడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీలు పెన్షనర్ల బకాయిల చెల్లింపు గురించి అడిగినా, చివరకు హెచ్చరించినా ప్రభుత్వం మౌనముద్ర వహిస్తున్నది. నిరసనలకు, నిరాహారదీక్షలకు కనీస స్పందన లేదు. కోర్టు ఉత్తర్వులను కూడా ఖాతరు చేయని పరిస్థితి. అంటే పెన్షనర్ల పట్ల ప్రభుత్వం చాలా చులకన భావంతో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. రెండేండ్ల క్రితం పెన్షనర్ల ఓట్లు మాత్రం కాంగ్రెస్ పార్టీకి కావాల్సి వచ్చింది. మళ్లీ ఐదేండ్లకు వారిని ఏదో విధంగా మభ్యపెట్టి వాళ్ల ఓట్లు దండుకోవచ్చునని దూ(దు)రాలోచన. నాడు కాళ్ళకు బలపాలు కట్టుకుని కాంగ్రెస్ కోసం ప్రచారం చేసిన మేధావి వర్గం నేడు ప్రభుత్వంతో చర్చిస్తాం అన్న ప్రకటనలకే పరిమితమైంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు సహజంగానే ప్రభుత్వాలకు బాసటగా నిలుస్తారు. ఏ ప్రభుత్వమైనా తమ ఉద్యోగుల బాగోగులు చూసుకోవడంలో రాజీ పడబోదు. 20 ఏండ్ల తర్వాత తెలంగాణలో అధికారం చేజిక్కించుకోవడానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకు, పెన్షనర్లకు హామీల వర్షం కురిపించింది. అమలులో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని, పెండింగ్ డీఏలు వెంటనే ప్రకటిస్తామని, ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని, ఆరోగ్య కార్డులు ఇస్తామని, 317 జీవో బాధితులు తదితర అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని ఇచ్చిన హామీలను ఉద్యోగులు, పెన్షనర్లు అమాయకంగా నమ్మి తమ మద్దతు తెలిపారు. క్రమంగా ప్రభుత్వ వైఖరి బట్టబయలైంది. మోసపోయిన ఉద్యోగులు పెన్షనర్లకు రెండేండ్లకు ఒక్క డీఏ విదిల్చింది. పీఆర్సీ నివేదిక అందుకునే సాహసమే చేయడం లేదు. పాత పెన్షన్ విధానం గూర్చి మాట మాత్రమైనా పలకడం లేదు. ఆరోగ్య కార్డు పథకం రకరకాల కారణాలతో అటకెక్కింది. నెలకు రూ.500 కోట్లు విడుదల చేసి ఉద్యోగుల పెన్షనర్ల ఆర్థిక డిమాండ్లు నెరవేర్చుతామన్న ప్రభుత్వం పది నెలల్లో కేవలం మూడుసార్లు మాత్రమే విడుదల చేసింది. అందులో పెన్షనర్లకు దక్కింది 15% కూడా లేదు. విడుదల చేసిన దానిలో



కేవలం మెడికల్ బిల్లులు మాత్రమే ఉన్నాయి. సహనం నశించిన వారు కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకున్నా వారికి కూడా పెద్దగా చెల్లింపులు జరగడం లేదు. మరోవైపు బకాయిల చెల్లింపునకు ఆర్థిక శాఖలో మామూళ్ల పర్వానికి తెరలేపారు. మరణించిన వారి అంత్యక్రియలకు చెల్లించే రూ.30 వేలు కూడా విడుదల చేయకపోవడం దారుణం. మొత్తం పెన్షనర్లకు 21 నెలల కాలానికి రూ.13,500 కోట్లు విడుదల చేస్తే వారు రోడ్డెక్కే పరిస్థితి రానే రాదు. కానీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టుగా కూడా లేదు. రాష్ట్రంలో గత రెండేండ్లలో దాదాపు 40 మంది పెన్షనర్లు ఆర్థిక భారం భరించలేక ఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ రకమైన పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కాని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కాని ఏర్పడలేదు. ప్రభుత్వానికి ఆర్థిక నియంత్రణ లోపించడమే ఇందుకు ప్రధాన కారణం. ప్రాధాన్యతలు పక్కదారి పట్టడంతో ప్రభుత్వం జవాబు చెప్పలేని పరిస్థితిలో ఉన్నది. నాటి ఓడ మల్లయ్యలు నేడు బోడి మల్లయ్యలయ్యారు.'ఆర్థిక స్థితి బాగాలేదు, అప్పు పుట్టడం లేదు, నన్ను కోసుకు తిన్నా పైసా రాదు, ఒకటవ తేదీనే జీతాలు ఇస్తున్నాం సంతోషించండి' అంటూ పలికిన ముఖ్యమంత్రి అందాల పోటీలకు, గ్లోబల్ సమ్మిట్ పేరుతోనూ మనవడి సరదా కోసం ఫుట్‌బాల్ మ్యాచ్ ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఏ రకమైన ఆర్థిక స్థితిని తెలియజేస్తుంది? ఇందులో ప్రజలకైనా, రాష్ట్రానికైనా ఏం ఒరిగింది? ప్రభుత్వమే అప్రతిష్టపాలైంది. అయినా ఇంకా ఉద్యోగులను, పెన్షనర్లను సర్దుకుపొమ్మని సలహా ఇవ్వడం ఆశ్చర్యకరం. ప్రజాసేవ చేస్తున్నామని చెప్పుకుంటున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ జీతభత్యాలను ఒక నెల త్యాగం చేస్తే వారికి ఉద్యోగ వర్గాల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఈతి బాధలు తెలుస్తాయి. కానీ ఉద్యోగులు సొమ్ములు. ఇలాంటి డిమాండ్ ఏనాడూ చేయడం లేదు. తమ ఆరోగ్యం కోసం ఖర్చు చేసిన మెడికల్ బిల్లులు, తాము దాచుకున్న జీపీఎఫ్, జీఎల్ఐసీ సొమ్ము వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. పదవీ విరమణ పొందిన వారి హక్కు అయన గ్రాట్యుటీ, కమ్యుటేషన్ బకాయిలను విడుదల చేయమని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ప్రతిరోజు జిల్లాలలో పెన్షనర్లు ఆందోళన చేస్తున్నా, కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పిస్తున్నా ప్రభుత్వం చెవులు, కళ్లు మూసుకుంది. ఐదు డీఏలు పెండింగ్ ఉన్న రాష్ట్రంగా దేశంలో రికార్డు సృష్టించింది తెలంగాణ. ఇంత బాధ్యతారహితమైన ప్రభుత్వాన్ని మొదటిసారిగా ప్రజలు 'మార్పు' పేరున తెచ్చుకున్నందుకు శిక్షను అనుభవించాల్సి వస్తున్నది. 'ప్రజలకు ఇచ్చే ఏ సంక్షేమ పథకాన్ని అయినా నిలిపివేసి ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిలు చెల్లించాలి' అంటూ స్వయంగా ముఖ్యమంత్రి ప్రజలను వారికి వ్యతిరేకంగా రెచ్చగొట్టినట్లుగా
మాట్లాడడం రాజనీతి కాదు.

ప్రజలు విజ్ఞులు కాబట్టే ఆయన వ్యాఖ్యలకు అనుకూల స్పందన రాలేదు. ఎందుకంటే ఉద్యోగ పెన్షనర్లు ప్రజల్లో భాగమే. అందరూ నేటి ప్రభుత్వ బాధితులే. ఓపిక నశించిన పెన్షనర్లు రోడ్డెక్కడం లేదా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. సంక్షేమం తమ మొదటి ప్రాధాన్యతగా చెప్పుకునే నేటి పాలకులు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంక్షేమం నిర్లక్ష్యం చేయడాన్ని సదరు వర్గాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఎనిమిది వారాల గడువిస్తూ పెన్షనర్ల సమస్యలను తీర్చాలని ఆదేశించింది. ఏమి అద్భుతాలు జరుగుతాయో వేచి చూద్దాం.మాటల్లోనూ, చేతల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వ డొల్లతనం బహిర్గతమైంది. ఇక ఇందుకు విరుగుడుగా ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచే దిశగా ఆలోచిస్తున్నట్లు, రహస్యంగా జీవో విడుదలకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. పదవీ విరమణ వయసును పెంచితే భవిష్యత్తులో బకాయిలు మరింత పేరుకుపోయి ప్రభుత్వం చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడవచ్చు. కానీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం మాత్రం కనుచూపుమేరలో లేదు. మరి అదే నిజమైతే నాడు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు తప్పు, అబద్ధం అని ప్రజల సాక్షిగా ఒప్పుకున్నట్లే. అదేవిధంగా పదవీ విరమణ వయస్సు పెంపు విషయంలో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్లే అవుతుంది. వారి జీవితాలతో ఆడుకున్నట్లే అవుతుంది. నోటిఫికేషన్లు ఇచ్చి వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎన్ని నియామకాలు చేపట్టిందో మనకు తెలుసు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు తతంగం పూర్తయిన తర్వాత కేవలం నియామక పత్రాలను అట్టహాసంగా ఇచ్చి తామే చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు. రెండేండ్లు గడిచినా నేటి వరకు నోటిఫికేషన్లు ఇచ్చింది లేదు, పోస్టులు నింపింది లేదు! ఇప్పుడు నిరుద్యోగులను కూడా దగా చేసే ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లతో ఈ విధంగా ఆడుకుంటుంటే కేంద్ర ప్రభుత్వం కూడా తానేమీ తక్కువ తినలేదు అన్నట్లు ప్రవర్తిస్తున్నది. వారి నెత్తిన పిడుగు పడవేయడానికి సిద్ధంగా ఉన్నది.

# మీ కష్టార్జితాన్ని ఇలా ఇన్వెస్ట్ చేయండి..!

# ప్రభుత్వ గ్యారెంటీతో అద్భుతమైన రాబడి









ప్రతి ఒక్కరూ సురక్షిత పెట్టుబడి కోరుకుంటారు. పోస్ట్ ఆఫీస్ కిసాన్ వికాస్ పత్ర (ఖవ్రా) పథకం 7.5 శాతం ఆకర్షణీయ వడ్డీ రేటుతో మీ డబ్బును 9 సంవత్సరాల 7 నెలల్లో రెట్టింపు చేస్తుంది. ఇది నష్టం లేని, 100 శాతం స్థిర రాబడిని అందించే ప్రభుత్వ పథకం. రూ.1000 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు.

ప్రతి ఒక్కరూ తాము సంపాదించే డబ్బు సురక్షితంగా ఉండాలని కోరుకుంటారు. కొంతమంది తమ డబ్బును సరైన చోట పెట్టుబడి పెట్టడం ద్వారా దాని విలువను పెంచుకోవాలని చూస్తారు. ఈ ఆశతో చాలా మంది తమ డబ్బును వేర్వేరు ప్రదేశాలలో పెట్టుబడి పెడతారు. అయితే మంచి రాబడితో పాటు సురక్షితమైన చోటు పెట్టుబడి పెడితే భవిష్యత్తుపై భరోసా ఉంటుంది.

1 / 5

అలాంటి ఓ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ గురించి మాట్లాడుకుంటే.. పోస్ట్ ఆఫీస్ ప్రత్యేకమైన పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం సహాయంతో మీరు నేరుగా రెట్టింపు రాబడిని పొందవచ్చు. ప్రత్యేకత ఏమిటంటే మీరు ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెడితే నష్టం వచ్చే ప్రమాదం లేదు. దీనితో పాటు మీరు 100 శాతం స్థిర రాబడిని పొందుతారు.

2 / 5

ఈ స్కీమ్ పేరు.. కిసాన్ వికాస్ పత్ర (ఖవ్రా). మీరు ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెడితే ప్రతి సంవత్సరం 7.5 శాతం ఆకర్షణీయమైన వడ్డీ రేటు పొందవచ్చు. ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి మీకు కనీసం 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. ప్రత్యేకత ఏమిటంటే మీరు ఈ పథకంలో రూ.1000 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే మీరు ఈ పథకంలో గరిష్ఠంగా ఏదైనా రూపాయలు పెట్టుబడి పెట్టవచ్చు. ఏ భారతీయ పౌరుడైనా సమీపంలోని పోస్టాఫీసుకు వెళ్లి ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఖాతా తెరవవచ్చు.

3 / 5

కొన్ని పథకాలలో మీరు ఒకసారి పెట్టుబడి పెట్టిన తర్వాత మీరు పెట్టుబడి పెట్టిన డబ్బును ఒక నిర్దిష్ట కాలం వరకు



ఉపసంహరించుకోలేరు. కానీ ఈ పథకంలో మీ ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, మీరు ఎప్పుడైనా డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతించబడతారు. ఈ పథకం కిసాన్ వికాస్ పత్ర మీకు 7.5 శాతం వడ్డీ లభిస్తుంది. అలాగే మీరు రెండున్నర సంవత్సరాల తర్వాత ఎప్పుడైనా పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు.

4 / 5

మీరు ఈ పథకంలో పెట్టుబడి పెడితే మీ డబ్బు తక్షణమే రెట్టింపు అవుతుంది. ప్రస్తుత వడ్డీ రేటును పరిగణనలోకి తీసుకుంటే, మీ డబ్బు 9 సంవత్సరాల 7 నెలల్లో రెట్టింపు అవుతుంది. ప్రత్యేకత ఏమిటంటే ఈ పథకంలో ఎటువంటి ప్రమాదం లేదు.

## క్రెడిట్ కార్డ్ రిపోర్ట్‌లో SMA అంటే ఏంటో తెలుసా..? అది ఎంత ముఖ్యమంటే..?

క్రెడిట్ రిపోర్ట్‌లో కనిపించే అనేది బ్యాంకులు ఇచ్చే ముందస్తు హెచ్చరిక సంకేతం. ఇది జరిమానా కాదు, కానీ జువీ× లేదా క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులో జాప్యాన్ని సూచిస్తుంది. ూహీూ-0, ూహీూ-1, ూహీూ-2 వంటి వివిధ దశలు రుణ జాప్యం తీవ్రతను చూపుతాయి, చివరకు చీూూకి దారితీయవచ్చు. ప్రస్తుతం క్రెడిట్ కార్డ్ వాడకం సర్వసాధారణమైపోయింది. ఈ డిజిటల్ యుగంలో క్రెడిట్ కార్డులు మన రోజువారీ అవసరాలలో భాగమయ్యాయి. అయితే మీరు ఎప్పుడైనా మీ క్రెడిట్ రిపోర్ట్‌ను తెరిచినప్పుడల్లా దానిపై ూహీూ అని ఉంటుంది. చాలా మంది దీన్ని ఒక జరిమానా అనుకుంటారు. నిజానికి ూహీూ అనేది జరిమానా కాదు, కానీ బ్యాంక్ ఇచ్చిన 'ముందస్తు హెచ్చరిక సంకేతం'. మొబైల్ బ్యాటరీ తక్కువగా ఉన్నప్పుడు నోటిఫికేషన్ వచ్చినట్లే మీ లేదా క్రెడిట్ కార్డ్ బిల్లు సకాలంలో చెల్లించనప్పుడు బ్యాంకులు అప్రమత్తమవుతాయి. అనేది కాదు, కానీ ఫైన్ పడేముందు చివరి హెచ్చరిక. మీరు దానిని సకాలంలో నిర్వహిస్తే, రుణాలు, క్రెడిట్ కార్డులు, తక్కువ వడ్డీ ఆఫర్లు మీ చేతుల్లోకి వస్తాయి. అందుకే ూహీూని తేలికగా తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. బిజినెస్ స్టాండర్డ్‌లో ప్రచురితమైన ఒక వార్తా నివేదిక ప్రకారం పూర్తి రూపం 'స్పెషల్ మెన్షన్ అకౌంట్ట. చెల్లింపులతో స్వల్ప సమస్య ఉన్న ఖాతాలను గుర్తించడానికి బ్యాంకులు లేదా చీదీఖీజలకు ఇది ఒక మార్గం. ఉదాహరణకు, మీ రుణ లేదా క్రెడిట్ కార్డ్ కనీస చెల్లింపు 90 రోజులు ఆలస్యమైతే, అది క్రెడిట్ నివేదికలో ూహీూగా కనిపిస్తుంది. మొత్తంమీద ఇది కస్టమర్ సకాలంలో చెల్లించడం లేదని, అతని ఖాతా ప్రమాదంలో ఉందని ఒక రకమైన హెచ్చరిక. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ని మూడు భాగాలుగా విభజించింది. ఇందులో ూహీూ-0, ూహీూ-1,2 ఉన్నాయి.




1 నుండి 30 రోజులు ఆలస్యం (చిన్న డిఫాల్ట్)

31 నుండి 60 రోజులు ఆలస్యం (కేసు తీవ్రంగా మారుతోంది)

61 నుండి 90 రోజుల ఆలస్యం (చాలా ఎక్కువ ప్రమాదం)

ఖాతా 90 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే, ఖాతా చీూూ అవుతుంది.

ప్రతి దశలో బ్యాంక్ పరిస్థితిని క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు (జ×జలు) నివేదిస్తుంది. ూహీూ ముఖ్య ఉద్దేశ్యం బ్యాంకుకు ముందస్తు హెచ్చరిక ఇవ్వడం, తద్వారా అది సకాలంలో చర్య తీసుకొని ఖాతా చీూూగా మారకుండా నిరోధించగలదు. క్రెడిట్ స్కోర్‌పై ూహీూ ప్రభావం ూహీూ ఖాతాలు క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఖాతా ూహీూ-0 నుండి ూహీూ-2కి తరువాత చీూూకి మారినప్పుడు, క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం కూడా పెరుగుతుంది. ఒకటి కంటే ఎక్కువ ఖాతాలు ూహీూలో ఉంటే, స్కోర్‌పై ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది.

## వినియోగదారులకు అలర్ట్.. వచ్చే వారంలో బ్యాంకులు భారీగా సెలవులు..!



ప్రతి రోజు చాలా మంది బ్యాంకు పనుల నిమిత్తం వెళ్తుంటారు. అయితే వచ్చే వారంలో బ్యాంకులకు సెలవులు ఉండనున్నాయి. బ్యాంకు పనులకు వెళ్లే వారు బ్యాంకులకు ఏయే రోజుల్లో సెలవులు ఉన్నాయో తెలుసుకుని వెళ్లడం చాలా ముఖ్యం. వచ్చే వారంలో.. 19 జనవరి 2026 నుండి ప్రారంభమయ్యే వారంలో మీరు బ్యాంకుకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన పని ఉంటే కొంచెం జాగ్రత్తగా ఉండటం అవసరం. తరచుగా ప్రజలు ఎటువంటి సమాచారం లేకుండా బ్యాంకు శాఖకు చేరుకుంటారు. తరువాత ఆ రోజు బ్యాంకు మూసి ఉంటుంది. అందుకే ముందస్తుగా బ్యాంకులకు ఏయే రోజుల్లో సెలవులు ఉన్నాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. వివిధ రాష్ట్రాలు, నగరాల్లో వేర్వేరు కారణాల వల్ల బ్యాంకు సెలవులు పాటిస్తారు. అందువల్ల మీ విలువైన సమయాన్ని ఆదా చేసుకోవడానికి బ్యాంకుకు వెళ్లే ముందు మీరు ఖచ్చితంగా సెలవుల జాబితాను తనిఖీ చేయాలి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) ప్రతి సంవత్సరం బ్యాంకు సెలవుల పూర్తి జాబితాను విడుదల చేస్తుంది. ఏ తేదీన, ఏ నగరంలో బ్యాంకులు మూసివేయబడతాయో, ఏ కారణం చేత అనేది స్పష్టంగా పేర్కొంటుంది. ఎలాంటి అసౌకర్యాన్ని నివారించడానికి ఆర్బీఐ సెలవుల జాబితాను ఒకసారి తనిఖీ చేయండి. రాబోయే వారంలో బ్యాంకులు ఏ రోజుల్లో మూసి ఉంటాయో తెలుసుకుందాం.

ఈ నగరాల్లోని బ్యాంకులు జనవరి 23న బంద్

జనవరి 23 శుక్రవారం దేశంలోని ఎంపిక చేసిన నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. అగర్తల, భువనేశ్వర్, కోల్‌కతాలోని బ్యాంకులు ఈ రోజున మూసివేయబడతాయి. వివిధ రాష్ట్రాల్లో జరుపుకునే పండుగలు, ప్రత్యేక రోజులు సెలవుదినానికి కారణం. వీటిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి, సరస్వతి పూజ, వీర్ సురేంద్ర సాయి జయంతి మరియు బసంత్ పంచమి ఉన్నాయి. అయితే, ఈ మూడు నగరాలు మినహా దేశంలోని అన్ని ఇతర ప్రాంతాలలో బ్యాంకులు యథావిధిగా తెరిచి ఉంటాయి.

జనవరి 24, 26 తేదీలలో..

జనవరి 24న దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలు ఉండవు. ఎందుకంటే జనవరి నెలలో నాల్గవ శనివారం. ప్రతి నెల నియమం ప్రకారం, నాల్గవ శనివారం అన్ని బ్యాంకులు మూసి ఉంటాయి. ఆ రోజున శాఖకు సంబంధించిన ఏ పని కూడా చేయలేము. మరుసటి రోజు ఆదివారం. దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. దీని తరువాత జనవరి 26 న కూడా దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేయబడతాయి. ఈ రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ సెలవుదినం. మీకు బ్యాంకుకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన పని ఉంటే, ఖచ్చితంగా సెలవు సమాచారాన్ని ముందుగానే తనిఖీ చేయండి.

## స్విస్ బ్యాంక్‌లో డబ్బు దాచుకుంటే వడ్డీ వస్తుందా? ఒక వేళ వస్తే ఎంత వస్తుందంటే..?




స్విస్ బ్యాంకులు ప్రపంచవ్యాప్తంగా గోప్యత, భద్రతకు ప్రసిద్ధి. చాలా మంది ధనవంతులు తమ డబ్బును ఇక్కడ దాచుకుంటారని నమ్ముతారు. అయితే, స్విస్ బ్యాంకులలో డబ్బు దాచుకుంటే అధిక వడ్డీ రాదు. ఇవి డబ్బు వృద్ధికి కాకుండా భద్రతకు ప్రాధాన్యత ఇస్తాయి. వాస్తవానికి, కొన్నిసార్లు నిర్వహణ ఛార్జీలు కూడా వసూలు చేస్తారు. స్విస్ బ్యాంక్ పేరు వినగానే నల్లధనం గుర్తుకు వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ధనవంతులు, రాజకీయ నేతలు లెక్కల్లో చూపని కోట్లాది రూపాయలను స్విస్ బ్యాంకులో దాచుకుంటారని చాలా మంది అనుకుంటారు. ఈ బ్యాంక్ గుర్తుకు రాగానే, కోట్ల విలువైన డిపాజిట్లు, భద్రత, గోప్యత అనే అంశాలు ఎక్కువగా చర్చకు వస్తాయి. అయితే స్విస్ బ్యాంక్‌లో డబ్బు దాచుకుంటే దానిపై వడ్డీ వస్తుందా? అనే చాలా మందిలో ఉంటుంది. ఇప్పుడు దాని గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. స్విస్ బ్యాంకు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా వాటి బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ, కఠినమైన నిబంధనలు, ప్రైవసీకి ప్రసిద్ధి చెందాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ధనవంతులు ఇక్కడ అనేక బ్యాంకులలో ఖాతాలను కలిగి ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాయకులు తమ డబ్బును ఇక్కడ దాచిపెడతారని నమ్ముతారు. ఇక్కడి బ్యాంకులలో డబ్బు సురక్షితంగా ఉంటుందని నమ్ముతారు. ఇక్కడి ఆర్థిక వ్యవస్థ రిస్క్ కంటే స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తుంది. అందుకే స్విస్ బ్యాంకుల్లో మీ డబ్బుపై మీకు ఎక్కువ రాబడి రాదు. ఎందుకంటే ఇక్కడ డబ్బు వృద్ధి కోసం కాదు, భద్రత కోసం జమ చేస్తారు. అందుకే ఇక్కడ డబ్బు పెరగదు. స్విస్ బ్యాంకులు రిటైల్ బ్యాంక్ సేవింగ్స్ ఖాతాలపై దాదాపు 0 శాతం లేదా కొన్నిసార్లు అంతకంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తాయి. కాబట్టి ఇక్కడి బ్యాంకులో డబ్బు జమ చేసినప్పుడు, అది పెద్దగా వడ్డీని సంపాదించదు. దీనికి విరుద్ధంగా, డబ్బును సురక్షితంగా ఉంచడానికి ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేస్తారు. భారతీయ బ్యాంకులు డిపాజిట్లు, పొదుపులపై వడ్డీని చెల్లిస్తాయి ఎందుకంటే ఈ బ్యాంకులు డిపాజిట్ చేసిన మొత్తాన్ని అప్పుగా ఇచ్చి దానిపై భారీ లాభాలను ఆర్జిస్తాయి. ఆ మొత్తంలో కొంత భాగాన్ని ఈ డిపాజిటర్లు, పొదుపు ఖాతాదారులకు వడ్డీ రూపంలో ఇస్తారు. కానీ స్విట్జర్లాండ్ బ్యాంకింగ్ నమూనా భిన్నంగా ఉంటుంది. అక్కడి ప్రభుత్వం, కేంద్ర బ్యాంకు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి, కరెన్సీని బలంగా ఉంచడానికి పనిచేస్తాయి. అందువల్ల, స్విస్ బ్యాంకుల్లోని పొదుపు ఖాతాలు నామమాత్రపు వడ్డీ లేదా అసలు వడ్డీ ఉండదు.

### 8వ తరగతి పాసైతే చాలు.. హామీ లేకుండా

## కేంద్రం నుంచి రూ.20 లక్షల వరకు రుణం!



8వ తరగతి పాసైతే చాలు కేంద్రం నుంచి సులభంగా రుణం పొందవచ్చు. అది కూడా వ్యాపారం చేసుకుందుకు ఎలాంటి పూచికత్తు లేకుండా కేంద్రం ప్రభుత్వం రుణం అందిస్తోంది. సుమారు రూ.20 లక్షల వరకు రుణం పొందేందుకు అవకాశం ఉంటుంది.. కేంద్ర ప్రభుత్వం యువతకు, వ్యాపారం ప్రారంభించడానికి ఆసక్తి ఉన్నవారికి సహాయం చేస్తోంది. వ్యాపారాన్ని ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి రూ.20 లక్షల వరకు రుణాలను అందిస్తోంది. ఎటువంటి హామీ అవసరం లేదు. ఇది పూచీకత్తు లేని రుణం. ఈ భారత ప్రభుత్వ పథకం గతంలో రూ.10 లక్షల వరకు మాత్రమే రుణాలను అందించింది. కానీ ఇప్పుడు రుణ పరిమితిని రూ.20 లక్షలకు విస్తరించారు. ఖీ2024-25 బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రుణ పరిమితిని రూ.20 లక్షలకు రెట్టింపు చేశారు. ఈ సాయం అందించే పథకం పేరు పథకం ప్రధాన్ మంత్రి ముద్ర యోజన (ూవీవ్). ఇది నాలుగు కేటగిరిలలోని వ్యాపారాలకు రుణాలు అందిస్తుంది. తద్వారా వారు కాలక్రమేణా తమ వ్యాపారాలను విస్తరించుకోవచ్చు. శిశు కేటగిరీ కింద రూ.50,000 రుణం, కిషోర్ కేటగిరీ కింద రూ.50,000 నుంచి రూ.5 లక్షల వరకు, తరుణ్ కేటగిరీ కింద రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు, తరుణ్ ప్లస్ కింద రూ.10 నుంచి 20 లక్షల వరకు రుణం ఇస్తారు. ప్రధానమంత్రి ముద్ర యోజనను మోడీ ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. ఇది ప్రత్యేకంగా సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వారి కోసం రూపొందించారు. 8వ తరగతి ఉత్తీర్ణులైనా ఏ భారతీయ పౌరుడైనా ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చు. ఎటువంటి విద్యా అర్హతలు అవసరం లేదు. ఈ పథకం కింద ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, నివాస ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, వ్యాపార ప్రణాళిక, కేవైసీ పత్రం, ఆదాయ రుజువు కలిగి ఉండటం అవసరం. అయితే నియమ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. ఎందుకంటే ఈరోజుల్లో రుణం పొందాలంటే ఎంతో ప్రాసెస్ ఉంటుంది. అలాంటి ఎలాంటి పూచికత్తు లేకుండా రుణం పొందాలంటే అన్ని అర్హతలు ఉండాల్సిందే.

## వెండి ధర భారీగా పడిపోనుందా..? రికార్డ్ స్థాయి నుంచి మొదలైన పతనం.. కొనసాగుతుందా?



బలమైన డాలర్, ఫెడ్ వడ్డీ రేటు అంచనాలు, నిరుద్యోగ డేటా మెరుగుదల, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు తగ్గడంతో గత వారం వెండి ధరలు గణనీయంగా పడిపోయాయి. జూవీజుశలో 5.5 శాతం తగ్గి 88.537 డాలర్ల వద్ద ముగిసింది. జవీజు మార్జిన్లు పెంచడం కూడా దీనికి కారణం. బలపడుతున్న ఖూ డాలర్, ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు అంచనాలు, మెరుగైన నిరుద్యోగ డేటా, అమెరికా -- ఇరాన్ ఉద్రిక్తతలు తగ్గడం గత వారం బంగారం, వెండి అమ్మకాలకు కారణం అయ్యాయి. వెండి ధరలు ఔన్సుకు 93.70 డాలర్ల రికార్డు స్థాయి నుండి దాదాపు 5.5 శాతం తగ్గాయి. శుక్రవారం, జూవీజుశలో వెండి ఔన్సుకు 88.537 డాలర్ల వద్ద ముగిసింది. ఇది దాదాపు ఒకే రోజు 4.15 శాతం తగ్గుదల. వెండి ధరలను నియంత్రించడానికి అమెరికా ప్రభుత్వం మార్జిన్లను పెంచడం వంటి సాంప్రదాయ పద్ధతులను ఆశ్రయించవచ్చని కొందరు వ్యాపారులు భావిస్తున్నారు. చికాగో మర్కంటైల్ ఎక్స్ఛేంజ్ (జవీజు) వెండిపై మార్జిన్లను పెంచినప్పుడు గతంలో అలాగే చేశారు. అవసరమైతే మరిన్ని మార్జిన్ పెంపుదలలు చేయవచ్చు. బలమైన డాలర్, ఫెడ్ పాలసీకి సంబంధించిన అంచనాలు, మెరుగైన నిరుద్యోగ డేటా కారణంగా వెండి ఒత్తిడిలో ఉందని సెబీ-రిజిస్టర్డ్ కమోడిటీ నిపుణుడు అనుజ్ గుప్తా తెలిపారు. ఇంకా, జనవరి, ఫిబ్రవరి 2026 వెండి ఫ్యూచర్స్ కాంట్రాక్టులపై జవీజు మార్జిన్లను 45 శాతానికి పెంచింది, ఇది అధిక స్థాయిలో కొనుగోళ్లను తగ్గించవచ్చు. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు 82 డాలర్ల కంటే తక్కువగా ఉండి తిరిగి పుంజుకోకపోతే, ధర గరిష్ట స్థాయికి చేరుకుందని భావించవచ్చని పేస్ 360కి చెందిన అమిత్ గోయల్ అంటున్నారు. అదేవిధంగా వీజశలో ధర కిలోకు రూ.2,70,000 కంటే తక్కువగా ఉంటే, లాభాల బుకింగ్ కాలం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. బంగారం-వెండి నిష్పత్తి 52 కంటే తక్కువగా ఉంది, అంటే వెండి ప్రస్తుతం బంగారం కంటే ఖరీదైనది. ఇది వెండి ధరలలో సంభావ్య దిద్దుబాటును సూచిస్తుంది, అయినప్పటికీ ఇంకా కొంత పెరుగుదలకు అవకాశం ఉంది 1980లో హంట్ బ్రదర్స్ కాలంలో వెండి ధర గణనీయంగా పెరిగిందని, కానీ తరువాత ధర 49 డాలర్ల నుండి 11 డాలర్లకి పడిపోయిందని అనుజ్ గుప్తా వివరించారు. 2011లో గరిష్ట స్థాయి తర్వాత దాదాపు 75 శాతం తగ్గుదల కూడా కనిపించింది. అదేవిధంగా గరిష్ట స్థాయి తర్వాత ఈసారి గణనీయమైన తగ్గుదల ఉంటుందని భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం అంతర్జాతీయ మార్కెట్లో వెండికి 8,283 డాలర్ల బలమైన మద్దతు. ధర 92 డాలర్ల కంటే ఎక్కువగా పెరిగితే, అది 95.100 డాలర్లకి చేరుకోవచ్చు. వీజశలో మద్దతు రూ. 2,80,000/2,83,000 వద్ద ఉంది మరియు రూ. 2,95,000 కంటే ఎక్కువగా కదులుతే రూ. 3,05,000, రూ. 3,20,000 మధ్య స్థాయిలకు దారితీయవచ్చు. మొత్తంమీద, వెండి హెచ్చుతగ్గులు కొనసాగవచ్చు, కాబట్టి పెట్టుబడిదారులు జాగ్రత్తగా ముందుకు సాగాలని సూచించారు.

## జనవరి 29న పార్లమెంట్‌లో సమర్పించనున్న కేంద్రం.. దీని ప్రాముఖ్యత ఏంటి?



బడ్జెట్ అంటే వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆదాయం, వ్యయాల అంచనా. ప్రభుత్వానికి ఎంత ఆదాయం ఉంది? ఎంత ఆదాయం వస్తుంది? ఎంత అప్పు వస్తుంది? ఏ ప్రాజెక్టులు, విభాగాలకు ఎంత డబ్బు అందుతుంది? అనే విషయాలను ముందుగానే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ఆర్థిక సర్వే గురువారం జనవరి 29న విడుదల కానుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవహారాల విభాగం రూపొందించిన సర్వే పత్రాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రతులను సమర్పిస్తారు. ప్రధాన ఆర్థిక సలహాదారు నేతృత్వంలోని బృందం ఈ నివేదికను తయారు చేసి ఆర్థిక మంత్రిత్వ శాఖకు సమర్పిస్తుంది. ఈ సంవత్సరం బడ్జెట్ సమావేశాల మొదటి భాగం జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతుంది. బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడతారు. సాధారణంగా ఆర్థిక సర్వే నివేదికను బడ్జెట్ ప్రతులను ముందు రోజు ప్రవేశపెడతారు. కానీ ఈసారి దానిని కొంచెం ముందుగానే ప్రవేశపెడుతున్నారు.

**ఆర్థిక సర్వేలో ఏముంది? దాని ప్రాముఖ్యత ఏమిటి?**

బడ్జెట్ అంటే వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆదాయం, వ్యయాల అంచనా. ప్రభుత్వానికి ఎంత ఆదాయం ఉంది? ఎంత ఆదాయం వస్తుంది? ఎంత అప్పు వస్తుంది? ఏ ప్రాజెక్టులు, విభాగాలకు ఎంత డబ్బు అందుతుంది? అనే విషయాలను ముందుగానే నిర్ణయించడం లేదా అంచనా వేయడం ద్వారా బడ్జెట్‌ను తయారు చేస్తారు. అయితే ఆర్థిక సర్వే దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిని పరిశీలిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశ మొత్తం ఆర్థిక పనితీరును ఇది విశ్లేషిస్తుంది. వ్యవసాయం, పరిశ్రమలతో సహా వివిధ రంగాల పనితీరును కూడా సమీక్షిస్తారు. ఈ సర్వేలో జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణం, ద్రవ్యలోటు మొదలైన ఆర్థిక పారామితులకు సంబంధించిన డేటా సంపద ఉంది. ఇది ప్రభుత్వ భవిష్యత్తు ఆర్థిక, ఆర్థిక విధానాలపై సూచనలను కూడా అందిస్తుంది.

## జీకెరీర్ ఫస్ట్ లవ్ లాస్ట్

# మహిళల్లో పెరుగుతున్న నయా ధోరణి!!

**కెరీర్‌కు ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చి, ప్రేమ, పెళ్లికి సెకండ్ ప్రయారిటీ ఇస్తున్న మహిళల్లో వివాహాలు 20 ఏళ్ల వరకు నిలబడే అవకాశం 78% పెరుగుతోంది.**



పదిరవై ఏండ్ల కిందట మహిళల ప్రయారిటీస్ వేరు.. ప్రస్తుత ఆధునిక మహిళల ప్రయారిటీస్ వేరు అంటున్నారు నిపుణులు. ఒకప్పటితో పోలిస్తే, సాంకేతిక, సామాజిక పరిస్థితుల్లో, అవసరాల్లో చాలా మార్పులు వచ్చాయి. స్త్రీలు వంటగదికే పరిమితమని, వారికి చదువువెందుకని, ఉద్యోగాలు ఎందుకని ప్రస్తుతం ఎవరూ అనట్లేదు. పురుషాధిక్య సమాజపు ధోరణి తగ్గుముఖం పడుతూ సమానత్వ భావన రోజు రోజుకూ పెరుగుతోంది. స్త్రీ, పురుషులు సమానమని, ఎవరికి నచ్చిన కెరీర్ అండ్ లైఫ్ ప్రయారిటీస్ ఎంచుకోవచ్చునని అందరూ అంగీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో కొత్త ధోరణి కూడా పెరుగుతోంది. ఏంటంటే.. చదువుకున్న మహిళలు కెరీర్‌కు ఫస్ట్ ప్రయారిటీ ఇస్తూ.. ప్రేమ, పెళ్లి, కుటుంబం వంటి వాటికి సెకండ్ ప్రయారిటీ ఇస్తున్నారు.

### ప్రేమ, పెళ్లి కూడా అవసరమే కానీ..

కెరీర్‌కు మాత్రమే ఫస్ట్ ప్రయారిటీ ఇస్తున్నారంటే.. మహిళల్లో ప్రేమ, పెళ్లి, కుటుంబం వంటి విషయాలపట్ల పూర్తిగా ఆసక్తి తగ్గుతుందని ఏమాత్రం కాదు. ఇక్కడ చాలామంది స్త్రీలు ఉద్దేశపూర్వకంగా లవ్ అండ్ మ్యారేజ్ వంటి వాటికి సెకండ్ లేదా లాస్ట్ ప్రయారిటీ ఇస్తున్నారని ప్యూ రీసెర్చ్ సెంటర్ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా జీవితంలో ఆర్థిక, మానసిక స్థిరత్వం సాధించేందుకు ప్రేమను, వివాహాన్ని ఆలస్యం చేస్తే, తాము జీవిత భాగస్వాములను మరింత ఆలోచనాత్మకంగా ఎంచుకుంటామని, విడాకుల రేటు తగ్గుతుందని చాలామంది మహిళలు భావిస్తున్నారు.

### ఆలస్యమే మంచిదా?

ఉదాహరణకు.. డిగ్రీ చదివిన తర్వాత లేదా ఏదో ఒక కెరీర్‌లో ప్రవేశించిన తర్వాత పెళ్లి చేసుకున్న మహిళల వివాహాలు 20 ఏళ్ల వరకు నిలబడే అవకాశం 78% ఉండగా, హైస్కూల్ వరకు చదివిన వారిలో, ఏ విధమైన ఉద్యోగాలు లేకుండా ఉంటున్నవారిలో అది 41% మాత్రమే ఉంటున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇటీవలి డేటా ప్రకారం.. అమెరికాలో విడాకుల రేటు 50 ఏళ్ల లోయెస్ట్‌కు చేరింది. ఎక్కువ చదువుకున్న వారు వివాహం చేసుకునే సమయంలో మరింత స్థిరత్వం కలిగి ఉండటం వల్ల ఇది సాధ్యమవుతోంది. మిగతా దేశాల్లోనూ ఈ ప్రభావం ఉందని నిపుణులు అంటున్నారు.

### ఆర్థిక స్థిరత్వం- భావోద్వేగ పరిణతి

జర్నల్ ఆఫ్ ఫ్యామిలీ సైకాలజీలో పబ్లిషైన లాంగిట్యూడినల్ అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. వాటి ప్రకారం.. 35 ఏళ్ల తర్వాత వివాహం చేసుకునే మహిళల్లో విడాకుల రిస్క్ 30% తక్కువగా ఉంటుంది. ఎందుకంటే వారు కెరీర్‌కు ఫస్టు ప్రయారిటీ ఇస్తున్నారు. ఆర్థిక స్థిరత్వం సాధిస్తున్నారు. దీంతోపాటు భావోద్వేగపరంగా పరిణతి చెంది, స్వయం అవగాహనతో ఉంటున్నారు. ప్రేమించే వ్యక్తి లేదా పెళ్లి చేసుకోబోయే భాగస్వామి విషయంలోనూ తమతో ఏకీభవించే వారిని, తమ అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చేవారిని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. ఈ విధంగా లక్ష్యాలపై స్పష్టత ఉండటం వల్ల 'ఆందోళనాత్మక అటాచ్‌మెంట్ తగ్గుతున్నదని, తమకు నచ్చకపోయినా సామాజిక అంచనాల వల్ల గానీ, కుటుంబ సభ్యుల సెంటిమెంట్ వల్ల గానీ తప్పుడు వ్యక్తితో 'సర్దుకుపోవాలి' అనే ఒత్తిడి కూడా తగ్గుతుందని స్త్రీ వాదులు, నిపుణులు పేర్కంటున్నారు. అందుకే ఆధునిక అమ్మాయిలు/మహిళలు కెరీర్ ఫస్ట్.. లవ్ అండ్ మ్యారేజ్ లాస్ట్ అంటున్నారు!

### ఇండియాలో..

'కెరీర్ ఫస్ట్.. లవ్ లాస్ట్' ట్రెండ్ ఇండియాలోనూ విస్తరిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతులైన మహిళల్లో ఎక్కువగా ఉంటోంది. చదువు, ఉద్యోగం, నైపుణ్యాలు, ఆర్థిక స్వాతంత్ర్యంపై దృష్టి పెట్టడంతో చాలామంది వివాహాన్ని ఆలస్యం చేస్తున్నారు. జీవితంలో స్థిరపడనిదే ప్రేమ దోమ జాన్తానై అంటున్నారు. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 (2019-21) డేటా ప్రకారం కూడా.. 18 ఏళ్ల వయసువారిలో వివాహాలు 47% నుంచి 23%కి తగ్గాయి. ఇది విద్య, ఉద్యోగం, ఆర్థిక స్థిరత్వంపై అవగాహనవల్లే సాధ్యమని నిపుణులు అంటున్నారు. అంటే మిలెనియల్స్, జెన్జ్ మహిళలు వ్యక్తిగత వృద్ధి, ఆర్థిక స్థిరత్వం కోసం తమ వివాహాలను ఆలస్యం చేస్తున్నారు లేదా తిరస్కరిస్తున్నారు.

# బంగ్లాదేశ్ కు ఎదురుదెబ్బ.. ఐసీసీ డెడ్‌లైన్!

**ఈనెల 21వ తేదీ వరకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు క్లారిటీ ఇవ్వాలని ఐసీసీ వెల్లడించిందట.**

బంగ్లాదేశ్ కు ఎదురుదెబ్బ.. ఐసీసీ డెడ్‌లైన్!

టీ20 ప్రపంచ కప్ నేపథ్యంలో ఇండియాలో పర్యటించబోమని బంగ్లాదేశ్ పదే పదే చెబుతున్న సంగతి తెలిసిందే. భద్రతా కారణాల వల్ల ఇండియాలో పర్యటించబోమని.. తమ మ్యాచ్ లు శ్రీలంకలో నిర్వహించాలని ఇప్పటికే ఐసీసీని కోరింది బంగ్లాదేశ్. అయితే దీనికి ఐసీసీ అస్సలు ఒప్పుకోవడం లేదని తెలుస్తోంది. ఇందులో భాగంగానే బీసీసీఐకి సమాచారం కూడా ఇచ్చిందట ఐసీసీ. బంగ్లాదేశ్ అడిగినట్లు వేదికలు మార్చుకుంటూ వెళ్ళేది లేదని తేల్చి చెప్పిందట. అంటే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు కూడా ఐసీసీ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

# కాలేయానికి ముప్పు.. ఈ మూడు అలవాట్లే కారణమా

**మూడు బలమైన కారణాల వల్లే వారానికొక నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ పేషెంట్ పుట్టుకొస్తున్నారని వైద్యుల సర్వేలో వెల్లడైంది.**



ఫ్యాటీ లివర్ డిసీజ్ ప్రపంచ మానవాళికి అదిపెద్ద ముప్పుగా మారింది. ముఖ్యంగా దక్షిణాసియాలో నాన్-ఆల్కహాలిక్స్ 'జెన్-జీ' అధికంగా ఫ్యాటీ లివర్ వ్యాధుల బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. మారుతున్న లైఫ్ స్టైల్‌కు అనుగుణంగా సౌత్ ఏసియన్లు జీవన శైలీలో మార్పులు చేసుకోలేకపోతున్నారని, మూడు బలమైన కారణాల వల్లే వారానికొక ఫ్యాటీలివర్ పేషెంట్ పుట్టుకొస్తున్నారని వరల్డ్ వైడ్‌గా వైద్యులు ఇటీవల చేపట్టిన సర్వేలో వెల్లడైంది. దక్షిణాసియాలో వారానికొకరు ఫ్యాటీ లివర్ బారినపడుతుండగా.. ఇక్కడి స్త్రీ-పురుషుల జీవనశైలి విధానాలు ఒకేలా ఉన్నాయని, ఈ ముప్పును ఎదుర్కొంటున్నవారిలో మూడు రెగ్యూలర్ అలవాట్లను గుర్తించినట్లు వెల్లడించారు.

### లేట్ నైట్ డిన్నర్..

నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధిని స్టీటోటిక్ లివర్ డిసీజ్ (హీూూూణ) అని కూడా అంటారు. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (చీూఖీూణ) కేవలం ఆల్కహాల్ సేవించడం వల్లనే రాదు. ఫుడ్ హ్యాబిట్స్ వల్ల కాలేయంలో అధిక కొవ్వు పేరుకుపోయి ఈ వ్యాధి సంభవిస్తుంది. దక్షిణాసియా ప్రజల్లో ఫ్యాటీలివర్ వ్యాధికి అర్ధరాత్రులు డిన్నర్ లేదా అల్పాహారం తీసుకోవడం మెయిన్ రీజన్. లేట్ నైట్ పార్టీలు, ఫంక్షన్స్, నైట్ షిఫ్ట్ ఉద్యోగాల కారణాలతో ఎప్పుడుపడితే అప్పుడే ఏదో ఒకటి తినేయడం, భోజనం చేసిన తర్వాత అది డైజేషన్ అయ్యేంతవరకు విరామం ఇవ్వకపోవడం కూడా ఒక ప్రధాన కారణమే. ఫుడ్ మాత్రమే కాదు టీ, కాఫీ, కూల్ డ్రింక్స్, స్నాక్స్ వంటివి కూడా జీర్ణక్రియ వ్యవస్థను దెబ్బతిసి ఫ్యాటీ లివర్ డిసీస్ కు కారణమవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు.

### ప్రోటీన్స్ లేని బ్రేక్ ఫాస్ట్..

ప్రోటీన్లు లేని అల్పాహారం తీసుకోవడం మరొక సమస్య. ఇడ్లీ, దోశ, పూరీ, సమోసా వంటివాటిలో కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటున్నాయి. రీఫైన్డ్ ఆయిల్, రీఫైన్డ్ కార్బొహైడ్రేట్లు, మైదా వంటి వాటిని చాలా మంది తింటున్నారు. ఇవన్నీ ఫ్యాటీ లివర్ వ్యాధితోపాటు డయాబెటిస్‌ను తెచ్చి పెడుతున్నాయి. ఇక కాఫీ, టీలు తేలికైనవే అయినప్పటికీ అందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, మెగ్నీషియం వంటి అనేక ఇతర బయోయాక్టివ్ సమ్మేళనాలు కొందరిలో షుగర్ లెవల్స్‌ను పెంచుతాయి. దీని ఫలితంగా తినాలనే కోరిక పుడుతుంది.

### ఇమ్యూనిటీ పవర్..

మన బాడీలో ఇమ్యూనిటీ పవర్ లేకపోతే ఇన్సులిన్ సెన్సిటివిటీ తగ్గిపోతుంది. రెసిస్టెన్స్ ట్రైనింగ్ లేకపోతే అది ఎప్పటికీ మెరుగుపడదు. కొవ్వు కాలేయంతో బాధపడుతున్న సగటు దక్షిణాసియన్లు ఎలాంటి రెసిస్టెన్స్ ట్రైనింగ్ తీసుకోరని, రోజుకు 12 నుండి 14 గంటలు డెస్క్ వద్ద కూర్చోవడంతో కార్డియో సమస్యల బారినపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. జీవక్రియ ఆరోగ్యానికి ఏది ముఖ్యమో తెలుసుకోవట్లేదని, ఒకవేళ తెలిసిన దానిని పాటించేందుకు సాహసం చేయట్లేదని చెప్పారు. మనం తినే ఆహారంలో 30నుంచి40 శాతం ప్రోటీన్, ఫైబర్ తప్పనిసరిగా చేర్చుకోవాలి. ఇలా ప్రయత్నించి చూస్తే 3 రోజుల్లో జీర్ణక్రియ వ్యవస్థలో మార్పులు కనిపిస్తాయని సూచించారు.

### ఫ్యాటీ లివర్ లక్షణాలు..

రోజులో ఎక్కువశాతం అలసిపోయినట్లు, అనారోగ్యంగా అనిపిస్తుంది. కాలేయ నొప్పి లేదా ఉదరంలో అసౌకర్యంగా ఉంటుంది. పొత్తికడుపు వాపు, చర్మంపై దురద, పసుపు రంగులో మూత్రవిసర్జన, కళ్ళు, అరచేతులు ఎర్రబారటం, వికారం, బలహీనత మొదలైనవి కాలేయ వ్యాధుల లక్షణాలు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా ఫ్యాటీ లివర్‌ను గుర్తించవచ్చు. రక్తపరీక్షల్లో ఎమ్మార్ ఎలాస్టోగ్రఫీ, ఫైబ్రో స్కాన్ మొదలైన అధునాత పద్ధతుల ద్వారా కాలేయం పనితీరును పరీక్షిస్తారు. కాలేయం పనితీరును బట్టి ఎఫ్ 0 నుంచి ఎఫ్ 4 వరకూ స్కోరింగ్ ఇస్తారు. ఈ పరీక్షల్లో ఎఫ్4 ఫలితం వస్తే వాళ్లు మూడో దశకు చేరుకున్నట్టు. మూడో దశను లివర్ ఫైబ్రోసిస్ అంటారు. లివర్ ఫైబ్రోసిస్ చాలా ప్రమాదకరం. నాలుగో దశలను సిరోసిస్ అంటారు. ఈ దశలో కాలేయం పూర్తిగా చెడిపోతుంది. ఈ దశకు చేరుకున్నవాళు 20 నుంచి 30 శాతం వరకూ చనిపోయే ప్రమాదం ఉంది.

### చికిత్స ఉందా!

ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడంతోపాటు వారానికి కనీసం 150 నిమిషాలు వ్యాయామం చేయాలి. అధిక బరువుతో ఉంటే మద్యం, సిగరేట్ తాగొద్దు. మొదటి దశలో ఉన్నవాళు మందులు వాడటం కన్నా క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఈ సమస్యను అధిగమించవచ్చు. వీళ్లు యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగ తీసుకోవాలి. తీపి పదార్థాలు, నూనెతో చేసిన పదార్థాలు తినడం తగ్గించుకోవాలి. రెండో దశకు చేరుకున్న వాళ్లు పై జాగ్రత్తలు తీసుకుంటూ వైద్యుల సలహా మేరకు మందులు వాడాలి. మూడు నాలుగు దశల వారికి తప్పని సరిగా మందులు వాడాల్సిందే. అయితే కొందరికి కాలేయం పూర్తిగా చెడిపోతుంది. అలాటప్పుడు మరో కాలేయాన్ని అమర్చాల్సి ఉంటుంది.

# విదర్భదే విజయ్ హజారే ట్రోఫీ- ఫైనల్ లో సౌరాష్ట్రపై విజయం

**సౌరాష్ట్రతో జరిగిన ఫైనల్‌లో 38 పరుగుల తేడాతో విజయం**



దేశవాళీ క్రికెట్‌లో విదర్భ జట్టు మరో మైలురాయిని అందుకుంది. ప్రతిష్ఠాత్మక విజయ్ హజారే ట్రోఫీని తొలిసారి కైవసం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సౌరాష్ట్రపై 38 పరుగుల తేడాతో గెలుపొందిన విదర్భ జట్టు, తమ తొలి వన్డే టైటిల్‌ను ఘనంగా ముద్దాడింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సమన్వయంతో ఆడిన విదర్భ ఆటగాళ్లు ప్రత్యర్థిపై పూర్తిస్థాయి ఆధిపత్యం చెలాయించారు. తొలుత టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన విదర్భ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 317 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది యువ బ్యాట్స్‌మన్ అథర్వ తైదె. కీలక ఫైనల్ మ్యాచ్‌లో బాధ్యతాయుతంగా ఆడిన అతడు 118 బంతుల్లో 128 పరుగులు చేసి జట్టును భారీ స్కోరు దిశగా నడిపించాడు. అతడి ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, మూడు సిక్సర్లు ఉండటం విశేషం. క్రీజ్ వద్ద నిలకడగా నిలిచిన అథర్వ, బౌలర్లపై ఒత్తిడి పెంచుతూ స్కోరు వేగాన్ని నిలబెట్టాడు. అథర్వకు అద్భుతమైన సహకారం అందించాడు యశ్ రాథోడ్. రెండో వికెట్‌కు వీరిద్దరూ కలిసి 133 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. రాథోడ్ 54 పరుగులు చేసి ఔటవ్వగా, ఓపెనర్ అమన్ మోఖడే 33 పరుగులతో కీలక సహకారం అందించాడు. మధ్య ఓవర్లలో వేగం తగ్గకుండా చూసిన విదర్భుడ చివరి ఓవర్లలో కూడా పరుగుల రేటును నిలబెట్టుకొని 317 పరుగుల భారీ స్కోరు సాధించింది. సౌరాష్ట్ర బౌలర్లలో అంకుర్ పన్వర్ నాలుగు వికెట్లతో మెరిశాడు. చిరాగ్ జాని, చేతన్ సకారియా చెరో రెండు వికెట్లు తీసి ప్రత్యర్థిని కొంతవరకు కట్టడి చేశారు. అయినప్పటికీ అథర్వ శతకం కారణంగా విదర్భ పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. ఆ తర్వాత 318 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌరాష్ట్ర ఇన్నింగ్స్ ఆరంభంలోనే కీలక ఆటగాళ్ల వికెట్లు కోల్పోయింది. టోర్నీలో ఆ జట్టు తరఫున అత్యధిక పరుగులు చేసిన హార్విక్ దేశాయ్, ఫైనల్ మ్యాచ్ లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అలాగే సెమీఫైనల్‌లో హీరోగా నిలిచిన విశ్వరాజ్ జడేజా కూడా విఫలమవడంతో సౌరాష్ట్ర ఒత్తిడిలో పడింది. మధ్య ఓవర్లలో ప్రేరక్ మన్కడ్ ఒకే ఒక్క ఆశాకిరణంగా నిలిచాడు. అతడు 88 పరుగులతో ధైర్యంగా పోరాడగా, చిరాగ్ జాని 64 పరుగులతో తోడయ్యాడు. ఇద్దరూ కలిసి మ్యాచ్‌ను మలుపుతిప్పే ప్రయత్నం చేశారు. కానీ అవసరమైన రన్‌రేట్ పెరిగిపోవడం, మరో వైపు వికెట్లు వరుసగా పడిపోవడం సౌరాష్ట్రను వెనక్కు నెట్టింది. విదర్భ బౌలింగ్ విభాగంలో యశ్ ఠాకూర్ నాలుగు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి పతనాన్ని వేగవంతం చేశాడు. నచికేత్ భూటె మూడు వికెట్లతో మెరిశాడు. కీలక సమయంలో వికెట్లు తీసిన వీరి ప్రదర్శన విదర్భ విజయానికి బలమైన పునాది వేసింది. చివరికి సౌరాష్ట్ర 48.5 ఓవర్లలో 279 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో అద్భుత శతకం చేసిన అథర్వ తైదెకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఫైనల్‌లో కీలకంగా రాణించిన అతడి ఇన్నింగ్స్ విదర్భ టైటిల్ ప్రయాణంలో మరిచిపోలేని ఘట్టంగా నిలిచింది. విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో తొలిసారి టైటిల్ గెలిచిన విదర్భ జట్టు సమిష్టి శ్రమకు ఫలితం దక్కిందని నిరూపించింది. గత కొన్నేళ్లుగా దేశవాళీ క్రికెట్‌లో స్థిరమైన ప్రదర్శన చూపుతున్న విదర్భ, ఈ విజయంతో తమ స్థాయిని మరోసారి చాటుకుంది.

# బరువు" తగ్గాలనుకుంటున్నారా నిపుణులు సూచిస్తున్న డైట్ టిప్స్ మీకోసం!

**ఇలా చేస్తే బరువు అదుపులో ఉంటుందట**

**నిపుణులు సూచిస్తున్న డైట్ ప్లాన్లు ఇవే!**



శారీరకంగా ఫిట్ ఉండాలన్నా, బరువు తగ్గాలన్నా వ్యాయామం తప్పక చేయాల్సిందే. అయితే, డైట్ పాటిస్తూ కూడా బరువును అదుపులో ఉంచుకునే అవకాశం ఉంది. అందుకే, వ్యాయామం కుదరని చాలా మంది డైట్ పాటిస్తున్నారు. బరువు పెరగకుండా మితంగా ఆహారాన్ని తీసుకోవడమే డైట్ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్, కీటో డైట్ అంటూ డైట్‌లో అనేక ట్రెండ్స్ వచ్చాయి. మరి, వేటితో ఎలాంటి లాభముందో ఇప్పుడు తెలుసుకుందాం!

### ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ :

ఈ డైట్‌లో ఆహారంపై కాకుండా టైంకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. 16:8, 20:4 పద్ధతిని బాగా ఫాలో అవుతుంటారు. అంటే 16 గంటలు లేదా 20 గంటలు ఎలాంటి ఆహారం తీసుకోకుండా ఫాస్టింగ్ చేసి ఆ తర్వాత 8 గంటలు లేదా 4 గంటలు కడుపు నిండా లాగించేస్తుంటారు. ఆ తర్వాత మళ్లీ 16 లేదా 20 గంటలు ఉపవాసం ఉంటారు. ఈ పద్ధతిలో కేలరీల గురించి చింతించాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. ఏమైనా తినొచ్చని సూచిస్తున్నారు. ఆకలి, బరువును నియంత్రించడంలో ఈ డైట్ సహాయపడుతుంది. శరీర మెటబాలిజం మెరుగుపడుతుంది. అయితే, గర్భిణులు, వృద్ధులు, డయాబెటిస్ పేషెంట్స్‌కు ఈ డైట్ సరిపడదు. ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ బరువు తగ్గడానికి ప్రభావవంతంగా ఉంటుందని, 10 వారాలలో 7-11 పౌండ్ల బరువు తగ్గే అవకాశం ఉందని ్ష్వ అధ్యయనం పేర్కొంది.

### కీటోజెనిక్ డైట్ :

ఈ విధానంలో చాలా తక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాన్ని తీసుకుంటారు. మామూలుగా మన శరీరం కార్బోహైడ్రేట్ల ద్వారా శక్తిని పొందుతుంది. ఇక్కడ తక్కువ కార్బోహైడ్రేట్లు తీసుకోవడం వల్ల శరీరం, నిల్వగా ఉన్న కొవ్వును కరిగించి శక్తిగా మార్చుకుంటుంది. దీంతో శరీరంలో కొవ్వు కరిగి బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. అలాగే, షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయట. ఈ పద్ధతిలో బ్రెడ్, స్వీట్స్, బంగాళదుంపలు, బియ్యం, గోధుమలు ఇలా ఎక్కువ కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవద్దు. డ్రై ఫ్రూట్స్, పాలకూర, క్యాబేజీ, గుడ్లు, మాంసాహారం వంటివి తినొచ్చు.

### మెడిటరేనియన్ డైట్ :

మెడిటరేనియన్ డైట్ అనేది మధ్యధరా సముద్ర తీర దేశాలైన గ్రీస్, ఇటలీ, స్పెయిన్ తదితర దేశాల్లోని ప్రజల ఆహారపు అలవాట్లలో ఈ డైట్ ఒకటి. దీంట్లో తీపి పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్, డీప్‌ఫ్రై వంటకాలు వంటివి తినకూడదు. తాజా పండ్లు, పచ్చి కూరగాయలు, చిరుధాన్యాలు, డ్రైఫ్రూట్స్, ఆలివ్‌నూనెతో చేసిన వంటలు మాత్రమే తినాల్సి ఉంటుంది. ఆరోగ్యకరమైన భోజనం చేయడమే మెడిటరేనియన్ డైట్ ప్లాన్. ఇది బరువు తగ్గడానికే కాదు, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుందంటున్నారు నిపుణులు. ఈ ఆహారం తీసుకునే వ్యక్తులు కాలక్రమేణా తక్కువ బరువు పెరుగుతారని బఝుజఱం.వఎబ అధ్యయనం పేర్కొంది. ఇది అధిక బరువు లేదా ఊబకాయం వచ్చే అవకాశాన్ని తగ్గిస్తుందని సూచిస్తుంది.

### ప్లాంట్ బేస్డ్ డైట్ :

ఈ డైట్ పాటించే వారు, పాలు, గుడ్లు, మాంసం ఇలా జంతు ఉత్పత్తులు తీసుకోవడం పూర్తిగా మానేసి కేవలం మొక్కల నుంచి వచ్చే ఆహారంపైనే ఆధారపడి ఉంటారు. తాజా పండ్లు, ఆకుకూరలు, పచ్చి కూరగాయలు, పప్పు ధాన్యాలు ఎక్కువగా తింటారు. ప్రాసెస్డ్ ఫుడ్ కు దూరంగా ఉంటారు. తద్వారా సహజంగా బరువు తగ్గుతారు. మెదడు చురుగ్గా మారడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అయితే, సరిపడా ఐరన్, ప్రొటీన్, విటమిన్ బి12 శరీరానికి అందేలా చూసుకోవాలి. ఈ డైట్ ఖర్చు కూడా తక్కువగా ఉంటుంది. అంతేకాదు, పర్యావరణహితంగానూ ఉంటుంది.

### స్మూతీ డైట్ :

ప్రస్తుతం బాగా పాపులరైన డైట్ ట్రెండ్ ఇది. భోజనానికి బదులుగా ప్రొటీన్, ఫైబర్ ఎక్కువగా ఉండే స్మూతీలను తీసుకుంటారు. పండ్లు, కూరగాయలు, ఓట్స్, విత్తనాలు, పప్పు వంటి పదార్థాలతో వీటిని తయారు చేస్తారు. భోజనం చేయడానికి కూడా సమయం లేని వ్యక్తులు ఈ స్మూతీలను ఎంపిక చేసుకుంటారు. ఈ డైట్ వల్ల పోషకాలు ఎక్కువగా అందడంతో పాటు తక్షణ శక్తి లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగవడంలో, బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

### లోకల్, ఆర్గానిక్ డైట్ :

స్థానికంగా లభించే, రసాయనాలు ఉపయోగించకుండా పండించే ఆహార పదార్థాలను తీసుకోవడమే ఈ డైట్ ప్రత్యేకత. ఆహారం తీసుకోవడంలో ఎలాంటి నిబంధనలు ఉండవు. కానీ, తాజాగా, పోషకాలు మెండుగా ఉండే ఆర్గానిక్ ఫుడ్‌ను మాత్రమే తీసుకోవాలి. ఆర్గానిక్ ఫుడ్‌కు కాస్త ఖర్చు ఎక్కువగా ఉంటుంది.

### రా ఫుడ్ డైట్ :

కొందరు కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను ఉడకబెట్టడం వల్ల అందులోని పోషకాలు నశిస్తాయని అనుకుంటారు. అందుకే, పూర్తిగా పచ్చి కూరగాయలు, తాజా పండ్లు తింటారు. ప్రాసెస్డ్ ఫుడ్, 48 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడి చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉంటారు. ఈ డైట్‌తో బరువు తగ్గడంతో పాటు జీర్ణక్రియ మెరుగవుతుంది. ఫలితంగా, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు దరిచేరవు.

### డిజిటల్ డైట్ :

ఇవేవీ వీలు కాకపోతే డిజిటల్ డైట్‌ను పాటిస్తున్నారు. ఎలాగంటే, మనం తినే ఆహారంలో ఎన్ని కేలరీలు ఉన్నాయి, ఎన్ని పోషకాలున్నాయనే విషయాన్నే ముందుగానే తెలుసుకుంటున్నారు. దీనికోసం ఆన్‌లైన్‌లో వెతుకుతున్నారు. ఇందుకు మొబైల్ యాప్స్, ఇతర పరికరాలూ అందుబాటులో ఉన్నాయి. మనం తినే ఆహారాన్ని స్కాన్ చేస్తే చాలు, వాటిలో కేలరీలు, పోషకాల విలువల గురించి వెల్లడిస్తాయి. దాన్ని బట్టి ఫుడ్ తీసుకోవడాన్ని నియంత్రించుకుంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం.

# క్వార్టర్స్‌లో ఓడిన లక్ష్యసేన్

**సాత్విక్‌చిరాగ్ జోడి నిష్క్రమణ**

**ముగిసిన భారత పోరాటం**




న్యూఢిల్లీ: సొంతగడ్డపై జరుగుతున్న ఇండియా ఓపెన్ సూపర్750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. ఒకే ఒక్కడు లక్ష్యసేన్ మాత్రమే క్వార్టర్ ఫైనల్ చేరగా... అతనూ అంతకుమించి ముందంజ వేయలేకపోయాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో లక్ష్యసేన్ 2117, 1321, 1821తో చైనీస్ తైపీ ప్లేయర్ లిన్ చున్ యి చేతిలో పరాజయం చవిచూశాడు. 2021 ప్రపంచ చాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత అయిన లక్ష్యసేన్ ప్రిక్వార్టర్స్‌లో 2119, 2110తో జపాన్ ఆటగాడు కెంట నిషిమోతోపై అలవోక విజయం సాధించాడు. సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్, హెచ్.ఎస్.ప్రణయ్, మాళవిక బన్సోద్ గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్ మ్యాచ్‌లలో పరాజయంపాలయ్యారు. పురుషుల సింగిల్స్‌లో క్రిస్టో పొపొవ్ (ఫ్రాన్స్)తో జరిగిన పోరులో శ్రీకాంత్ 1421, 2117, 1721తో ఐదో సీడ్ ఫ్రాన్స్ ప్లేయర్ ధాటికి పరాజయం చవిచూశాడు. ప్రణయ్ కూడా 2118, 1921, 1421తో ఎనిమిదో సీడ్ లోహ్ కియన్ యూ (సింగపూర్) చేతిలో పోరాడి ఓడాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్లో మాళవిక బన్సోద్ 1821, 1521తో చైనాకు చెందిన ఐదో సీడ్ హన్ యూవ్ చేతిలో ఓడిపోయింది. మహిళల డబుల్స్ రెండో రౌండ్లో పుల్లెల గాయత్రిట్రెసా జాలీ జంట 2220, 2224, 2123తో ఏడో సీడ్ లి యిజింగ్‌లూయో జుమిన్ (చైనా) చేతిలో పరాజయం చవిచూసింది.

### వివాదాస్పద నిర్ణయంతో....

పురుషుల డబుల్స్ రెండో రౌండ్లో మూడో సీడ్ సాత్విక్‌చిరాగ్ ద్వయం 2725, 2123, 1921తో ప్రపంచ 22వ ర్యాంకు జోడీ హిరోకి మిదొరికవక్యోహే యామషిత (జపాన్) చేతిలో ఓడింది. భారత, జపాన్ జోడీలు అప్పటికే చెరో గేమ్ గెలిచాయి. నిర్ణాయక గేమ్‌లో హోరీహోరీగా తలపడుతున్నాయి. ఇలాంటి దశలో స్కోరు 1515 వద్ద దురదృష్టవశాత్తు నెట్‌కు సాత్విక్ తగిలాడు. దీంతో చైర్ అంపైర్ ప్రత్యర్థి జోడీకి పాయింట్ ఇచ్చాడు. వెంటనే దీనిపై అంపైర్‌కు సాత్విక్ వివరణ ఇచ్చాడు. చిరాగ్ వీడియో రిఫరల్‌ను పరిశీలించాలని కోరాడు. కానీ చైర్ అంపైర్ తన నిర్ణయానికే కట్టుబడి ఉండటంతో ఇది భారత జోడీ తిరిగి పుంజుకోకుండా చేసింది. ప్రతీ గేమ్‌లోనూ అసాధారణ పోరాటపటిమ కనబరిచిన అగ్రశ్రేణి భారత ద్వయం ఇంత జరిగినా కూడా తమ పరాజయానికి సాకుగా ఈ ప్రతికూలతను చెప్పనేలేదు. కీలకమైన సమయంలో ప్రత్యర్థి జోడీనే తమకన్నా మిన్నగా పాయింట్లు సాధించడం వల్లే ఓడిపోయామని సాత్విక్ జంట మ్యాచ్ ముగిసిన అనంతరం వెల్లడించింది.

# ఎండబెట్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన...



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 19:** ఎండబెట్ల గ్రామ అభివృద్ధిలో కీలకమైన మౌలిక వసతుల కల్పన దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఎండబెట్ల వద్ద హై లెవెల్ బ్రిడ్జి, సీసీ రోడ్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల నిర్మాణాలకు శంకుస్థాపన, ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. గ్రామ సమీపంలోని వాగుపై వరదకాలంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా 10 కోట్ల రూపాయల వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ బ్రిడ్జి పూర్తయితే గ్రామ ప్రజలకు ఏడాది పొడవునా సురక్షిత రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు.అదే విధంగా గ్రామంలో అంతర్గత రహదారుల అభివృద్ధి కోసం 2 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1 కోటి 5 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన కొత్త తరగతి గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడమేనని, విద్య, రవాణా, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు.కార్యక్రమం అనంతరం స్థానికులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో
## 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభం...



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 19:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి మహాభిషేకం, ధ్వజారోహణం, అఖండ దీపారాధన, గోపూజ వంటి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ అధ్యక్షులు ఆకారపు విశ్వనాథం బ్రహ్మోత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్ అర్చక బృందంతో కలిసి నవగ్రహ పూజలు, పుణ్యావాచనం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దొడ్ల ఈశ్వర్‌రెడ్డి ఇందుమతి దంపతులతో కలిసి గణపతి హోమాన్ని విశేషంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం సరస్వతి అమ్మవారి మూలవిరాట్‌కు సామూహిక అభిషేకాలు, ప్రాతఃకాల పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఉదయం 10 గంటలకు నవగ్రహ హోమం, గో కల్యాణం, గోతులాభారం నిర్వహించడంతో పాటు 'ఓం శ్రీ రక్షా' కోలాట బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు గోమాతలతో ఊరేగింపు, ప్రదోషకాల పూజలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా చిన్నారులకు ప్రతిరోజూ అక్షరాభ్యాసాలు, అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశారు. నిత్య అన్నప్రసాద సత్రంలో భక్తులకు సామూహిక భోజనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, మిడిదొడ్డి పాండురంగయ్య, సోమిశెట్టి రవికుమార్, దొడ్ల ఇందుమతి, భూపాల్‌రెడ్డి, అల్లంపల్లి శివకుమార్, మాధవి, అర్చకులు పవన్ కుమార్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో 'ఆరోగ్య మహిళ' ప్రత్యేక శిబిరం...

నాగర్ కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 19:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నేడు మంగళవారం మహిళల ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఆరోగ్య మహిళ' ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో, ప్రాణాంతక వ్యాధుల నుంచి ముందస్తు రక్షణ పొందేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని రూమ్ నెంబరు 24లో ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరం కొనసాగనుందని తెలిపారు. స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమ, డాక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన వైద్య బృందం మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.రుతుక్రమ సమస్యలు, గర్భాశయ సంబంధిత వ్యాధులు, గర్భాశయంలో గడ్డలు, ఫైబ్రాయిడ్స్, సిస్టులు, రక్తహీనతతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ వి.శేఖర్ సూచించారు. పరీక్షలకు వచ్చే మహిళలు గతంలో చేయించుకున్న వైద్య నివేదికలు, స్కానింగ్ రిపోర్టులు, ఇతర చికిత్సల పత్రాలు, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో అన్ని రకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి చికిత్సలు అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. శిబిరానికి సంబంధించిన మరిన్ని వివరాలకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి హెల్ప్‌డెస్క్ ఇన్‌చార్జ్ టి.యాదగిరిని సెల్ నెంబర్ 90149 32408లో సంప్రదించవచ్చని తెలిపారు.

## వర్జీనియాలో డ్రగ్స్ అమ్ముతూ, వ్యభిచార
## ముఠా నిర్వహిస్తున్న భారతీయ సంతతి జంట అరెస్టు




వర్జీనియా **ఆకాంక్ష జనవరి 19:** అమెరికాలోని నార్తర్న్ వర్జీనియాలో డ్రగ్స్ అమ్ముతూ, వ్యభిచార ముఠా నిర్వహిస్తున్న భారతీయ సంతతి జంట ను అరెస్టు చేశారు. తమ స్వంత హోటల్‌లో ఈ కార్యకలాపాలకు పాల్పడినట్లు కోర్టు డాక్యుమెంట్లలో పేర్కొన్నారు. ఈ కేసులో కోశా శర్మ, ఆమె భర్త తరుణ్ శర్మపై అభియోగాలు నమోదు చేశారు. డమ్‌ఫ్రైస్‌లోని రెడ్ కార్పెట్ ఇన్‌లో డ్రగ్స్ అమ్మినట్లు, వ్యభిచారం నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కోశా ఎల్ఎల్‌సీ ద్వారా ఆ మోటల్‌ను నిర్వహించినట్లు తెలుస్తోంది. తమ ప్రమేయంతోనే దందా నిర్వహించారని, దాని ద్వారా ఆర్థిక లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి.2023 మే నుంచి రెడ్ కార్పెట్ ఇన్‌ను శర్మ దంపతులు లీజ్‌కు తీసుకుని నడిపినట్లు తెలుస్తోంది. డ్రగ్ సేల్స్, వ్యభిచార ముఠా ద్వారా వచ్చిన లాభాల్లో వాటా తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కేవలం లాడ్జింగ్ సౌకర్యం మాత్రమే కల్పించే మోటల్ ద్వారా దందా సాగినట్లు తెలుస్తోంది. ఫెంటనిల్ లాంటి మాదకద్రవ్యాలు అమ్మినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎఫ్‌బీఐతో పాటు ప్రిన్స్ విలియమ్ కౌంటీ పోలీసు శాఖ, వర్జీనియా పోలీసు శాఖ ఈ కేసులో సంయుక్తంగా దర్యాప్తు చేపట్టింది.

## ఆఫీసులోనే హగ్గింగ్, కిస్సింగ్..
# కర్నాటక డీజీపీ వీడియో వైరల్



బెంగుళూరు **ఆకాంక్ష జనవరి 19:** కర్నాటక లో డీజీపీ ర్యాంక్ ఐపీఎస్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావుకు చెందిన రాసలీలల వీడియో వైరల్ అవుతున్నది. ఇప్పటికే ఆయన అనేక విమర్శలు ఎదుర్కొంటున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ కేసులో ఆయన కుమార్తె రన్యారావుపై దర్యాప్తు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆఫీసు ఛాంబర్‌లో ఓ మహిళతో సరసం ఆడుతున్న దృశ్యాలకు చెందిన వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్నది. ఓసారి యూనిఫామ్ వేసుకుని, సివిల్ దుస్తుల్లో మరోసారి.. వేర్వేరు మహిళలను హత్తుకుంటూ, కిస్ ఇస్తూ డీజీపీ రామచంద్రరావు ఆ వీడియోలో కనిపించారు.ఆఫీసు వేళల్లో ఆయన రాసలీలలు ఆడడం అభ్యంతరకరంగా మారింది. డీజీపీ ఆఫీసులోనే ఆ వీడియోను చాలా సీక్రెట్‌గా రికార్డింగ్ చేశారు. కనీసం అయిదారు నెలల క్రితం ఆ వీడియో తీసినట్లు అనుమానిస్తున్నారు. అయితే కర్నాటక గవర్నమెంట్ దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో ఇంకా తెలియడం లేదు. ఆ వీడియో ఘటన పట్ల సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆఫీసర్ నుంచి సీఎం వివరణ కోరారు.తానేమీ తప్పు చేయలేదని ఆ డీజీపీ అన్నారు. ఈ రోజుల్లో ఏదైనా సాధ్యమే అని, తన లాయర్లతో మాట్లాడిన తర్వాత దీని గురించి వెల్లడిస్తానని డీజీపీ రామచంద్ర రావు తెలిపారు. అది మార్ఫింగ్ చేసిన వీడియో అని, నన్ను టార్గెట్ చేశారన్నారు.

# చదువుతోనే సమాజంలో మార్పు....

## విద్య, వైద్య రంగాలకే రాష్ట్ర ప్రభుత్వ అత్యధిక ప్రాధాన్యత...
## మంత్రి దామోదర్ రాజనర్సింహ...




నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 19:** చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యా-వైద్య రంగాల అభివృద్ధినే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా ముందుకు తీసుకెళ్తోందని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని పలు మున్సిపాలిటీల్లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని ఎండబెట్ల వద్ద రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.2 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.1 కోటి 5 లక్షల 50 వేల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల ప్రారంభం, రూ.9 కోట్ల వ్యయంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో రూ.10 కోట్లతో సీసీ రోడ్ల పనులు, రూ.10 కోట్లతో డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, రూ.3 కోట్ల 14 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో కేసరి సముద్రం మినీ ట్యాంక్ బండ్ ఆధునికీకరణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, చదువే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్య ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత కీలకంగా తీసుకుని ముందుకు సాగుతున్నారని అన్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయుల నియామకం, ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తున్నామని చెప్పారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అదే విధంగా ప్రతి పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాల బలోపేతమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, వైద్య సిబ్బంది నియామకం ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య



సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఇప్పటికే 109 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేశామని, వృద్ధ తల్లిదండ్రుల కోసం 37 ప్రణామ్ కేంద్రాలను ప్రారంభించామని మంత్రి వెల్లడించారు. రూ.200 కోట్ల వ్యయంతో 105 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని, విద్యార్థులకు పోషకాహారం, స్కిల్ ఎడ్యుకేషన్ అవసరమని అన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. అంతకు ముందు మంత్రి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి లక్ష్యాలు, ఆశయాలపై చర్చించారు. ఐఏఎస్, డాక్టర్, ఇంజినీరింగ్, ఆర్మీ, నేవీ వంటి రంగాల్లో రాణించాలని విద్యార్థులు తమ అభిలాషను వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, నిరంతర శ్రమ, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే తప్పకుండా విజయం సాధించవచ్చని మంత్రి విద్యార్థులకు సూచనలు చేశారు. ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజలే నడిపిస్తున్నారని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం విధానాలు అమలు చేస్తోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 27 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా, ఇందుకు ప్రభుత్వం రూ.93 కోట్లు ఆర్టీసీకి చెల్లించిందన్నారు. అలాగే 500 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని 10 వేల మంది వినియోగించుకున్నారని, ఇందుకు రూ.3 కోట్ల 36 లక్షలు ప్రభుత్వం భరించిందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ రాయితీగా రూ.7 కోట్ల 55 లక్షలు చెల్లించామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, వంగూరు మండలంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లాను విద్యా హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. గత రెండేళ్లలో నియోజక వర్గంలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. త్వరలో నాగర్‌కర్నూల్‌కు ఇంజినీరింగ్ కళాశాలను తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను అత్యాధునిక హంగులతో పది నెలల్లో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ, ఇది ప్రజా ప్రభుత్వం అని, విద్య-వైద్య రంగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాల్లో నిలిచి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.రానున్న రోజుల్లో నాగర్‌కర్నూల్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పట్టణంలోని 245 మహిళా సంఘాల సభ్యులకు రూ.7 కోట్ల 80 లక్షల 324 వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతిని ప్రేమ పేరుతో మోసం..
# ఎస్సై కి 10 సంవత్సరాల జైలు శిక్ష



గుంటూరు **ఆకాంక్ష జనవరి 19:** ఓ యువతిని ప్రేమ పేరుతో మోసం చేశాడు ఓ ఎస్సై. దీంతో ఆ ఎస్సైకి గుంటూరు జిల్లా న్యాయస్థానం శిక్ష విధించింది. రవితేజ అనే ఎస్సై నగరం పాలెం ఎస్సైగా ఉన్న సమయంలో ఓ యువతిని ప్రేమ పేరుతో మోసం చేశాడు. దీంతో యువతి న్యాయం కోసం కోర్టును ఆశ్రయించింది. ఈ కేసుపై విచారణ జరిపిన జిల్లా 4వ అదనపు కోర్టు న్యాయమూర్తి రవితేజకు 10 సంవత్సరాల కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. రవితేజ ప్రస్తుతం అమృతలూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు.

## తెలుగువారు అన్ని రంగాల్లో నెం.1గా ఉండాలి: లోకేశ్



జ్యూరిక్ **ఆకాంక్ష జనవరి 19:** ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తెలుగు అన్ని రంగాల్లో నెం.1గా ఉండాలని ఆకాంక్షించారు. "సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపికి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటి, క్వాంటమ్ అంటూ ఏపిని చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు" అని లోకేశ్ పేర్కొన్నారు.ం

## బిజెపి కొత్త జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా ఏకగ్రీవం

న్యూఢిల్లీ **ఆకాంక్ష జనవరి 19:** భారతీయ జనతా పార్టీ(బిజెపి)కి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుత అధ్యక్షుడు జెపి నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. ఉదయం 11 గంటలకు నితిన్ పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తారు. బిహార్‌కు చెందిన నితిన్ నబీన్(46)ను గతేడాది డిసెంబర్‌లో బిజెపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ.. పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చాయి. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా నితిన్ గెలిచారు. బిహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలి నేతగా ఆయన గుర్తింపు పొందారు.

# హైదరాబాద్‌లో భారీగా పోలీసుల బదిలీలు

హైదరాబాద్ **ఆకాంక్ష జనవరి 19:** హైదరాబాద్‌లో భారీగా పోలీసుల బదిలీలు చేపట్టారు. 54 మంది సీఐలను బదిలీ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సిటీ కమిషనర్ సజ్జనార్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్ నుంచి భారీగా బదిలీలు చేపట్టగా.. మరో 26 మంది సీఐల బదిలీలను పెండింగ్‌లో పెట్టారు. వారిని సీపీ కార్యాలయంలో రిపోర్టు చేయమని ఆదేశాలు జారీ చేశారు.

## కొమురవెల్లి మండల్ తన
# కర్తవ్యాన్ని నిలబెట్టుకున్న కానిస్టేబుల్..



కొమురవెల్లి/**ఆకాంక్ష జనవరి 19:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలో మల్లన్న స్వామి మొదటి వార దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.ఈ నేపథ్యంలో ఆలయ పరిసరాలు, పెద్దపట్నం ప్రాంతంలో భక్తుల రద్దీ నెలకొంది. దర్శనానికి వచ్చిన హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌కు చెందిన సాగ అశోక్ అనే భక్తుడు అనుకోకుండా ఒక కిలో వెండి కడియాన్ని పోగొట్టుకున్నాడు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే అక్కడ విధులు నిర్వహిస్తున్న కొమురవెల్లి మండల పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ సతీష్ బాబు అప్రమత్తమయ్యారు. భక్తులు గుర్తించి అందజేసిన వెండి కడియాన్ని మానవతా దృక్పథంతో స్వీకరించి, వెంటనే కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి భద్రపరిచారు. తదనంతరం సంబంధిత భక్తుడిని గుర్తించి, పూర్తి వివరాలు నిర్ధారించిన అనంతరం వెండి కడియాన్ని నిజమైన యజమానికి అప్పగించారు. కానిస్టేబుల్ సతీష్ బాబు చూపిన నిజాయితీ, బాధ్యతాయుతమైన సేవాభావం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు సతీష్ బాబు నిజాయితీని కొనియాడుతూ, పోలీసు శాఖకు ఆయన గర్వకారణమని ప్రశంసించారు. విధి నిర్వహణలో మాత్రమే కాకుండా మానవత్వంలోనూ ఆదర్శంగా నిలిచిన కానిస్టేబుల్ సతీష్ బాబు పలువురి ప్రశంసలు అందుకున్నారు.ం

# సమ్మక్కసారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష...

ఓదెల/**ఆకాంక్ష జనవరి 19:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో ఈ నెల 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న సమ్మక్కసారలమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్లను పోత్కపల్లి ఎస్సై రమేష్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. జాతర ప్రదేశాన్ని సందర్శించిన ఆయన, నిర్వాహకులు మరియు స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమగ్ర భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్సై రమేష్ సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వాహనాల రాకపోకలను సక్రమంగా నియంత్రించాలని నిర్వాహకులను ఆదేశించారు.జాతర సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించి, భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై రమేష్ స్పష్టం చేశారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా గ్రామాల్లో పారిశుధ్య విప్లవం...
## వేగంగా సాగుతున్న శుభ్రత పనులుడ





నాగర్‌కర్నూల్ టౌన్/ **ఆకాంక్ష జనవరి 19:** నాగర్‌కర్నూల్ మండలంలోని వివిధ గ్రామాలు పారిశుధ్య పనులతో సరికొత్త రూపును సంతరించుకుంటున్నాయి. ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు తమ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడంతో గ్రామాలు క్రమంగా శుభ్రత, సౌందర్యంతో కళకళలాడుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా పాలన లోపంతో కళాహీనంగా మారిన గ్రామాలు నేడు పరిశుభ్రతతో పాటు మౌలిక వసతుల కల్పనలో ముందడుగు వేస్తున్నాయి.గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించేందుకు జేసీబీ యంత్రాల సహాయంతో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మురుగు కాలువల వెంట పెరిగిన ముళ్లపొదలు, చెత్తను తొలగించి మురుగునీరు సవ్యంగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నారు. వీధులన్నింటినీ రోజు విడిచి రోజు ఊడిపిస్తూ పరిశుభ్రతను కాపాడుతున్నారు. దీంతో గ్రామాలు సుందరంగా దర్శనమిస్తున్నాయి. చీకట్లో మునిగిపోయిన గ్రామ రహదారులు ఇప్పుడు వీధిదీపాల వెలుగులతో వెలిగిపోతున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల వల్ల రాత్రివేళ గ్రామాలు వెలుగులు విరజిమ్ముతున్నాయి. ముఖ్యంగా పాలెం గ్రామంలో సర్పంచ్, వార్డు సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి వార్డులో పారిశుధ్య పనులను చురుగ్గా చేపడుతున్నారు. రహదారుల సుందరీకరణతో పాటు లోపాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వేగంగా మరమ్మతులు చేపడుతున్నారు.గ్రామాల్లో పారిశుధ్యం, మురుగునీటి నిర్వహణ, వీధిదీపాలు, రహదారుల శుభ్రత, చెత్త సేకరణ, మంచినీటి సౌకర్యాలు సకాలంలో అందుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, గ్రామపంచాయతీ సిబ్బందితో వీధిదీపాల ఏర్పాటు చేయించడం, వార్డు వార్డుకు తాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం వంటి పనులు ప్రజల నుంచి మంచి స్పందన పొందుతున్నాయి. కొన్ని గ్రామాల్లో మహిళా సర్పంచులు ఎన్నిక కావడంతో వారి భర్తలు, కుమారుల సహకారంతో అభివృద్ధి పనులు సమన్వయంతో సాగుతున్నాయి. సమిష్టి కృషితో గ్రామాలను పరిశుభ్రంగా, అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గ్రామస్తులు కొనియాడుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా గ్రామాలు ఇకపై శుభ్రతకు చిరునామాగా మారుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# అప్పుల బాధతో వ్యాపారి ఆత్మహత్యాయత్నం
## నెల్లూరు జిల్లా ఇనమడుగు గ్రామానికి చెందిన వ్యాపారి మల్లికార్జున్ రెడ్డి ఆత్మహత్యాయత్నం చేశారు...

నెల్లూరు రూరల్: నెల్లూరు జిల్లా కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి చెందిన వడ్ల వ్యాపారి పలగంటి మల్లికార్జున్ రెడ్డి అప్పుల బాధతో సోమవారం రాజుపాలెం తన ఆఫీసు వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అప్పుల బాధ భరించలేక కొంతకాలంగా తెలంగాణ కామారెడ్డిలో తన బంధువుల ఇంట్లో మల్లికార్జున్ రెడ్డి ఉంటున్నారు. అప్పులు ఇచ్చిన కొందరికి ఈ విషయం తెలియడంతో పోలీసులను వెంటబెట్టుకుని కామారెడ్డికి వెళ్లారు. జనవరి 12న మల్లికార్జున్ రెడ్డిని కలిశారు. అక్కడి నుంచి మల్లికార్జున్ రెడ్డిని తీసుకొని వెళ్లి రెండు రోజుల పాటు రహస్య ప్రాంతంలో ఉంచారు. ఖాళీ చెక్కులపై సంతకాలు చేయించుకున్నారు. దీంతో మనస్థాపానికి గురైన మల్లికార్జున్ రెడ్డి పురుగులు మందు తాగారు. అపస్మారక స్థితిలో ఉన్న మల్లికార్జున్ రెడ్డిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

# 'భారత్?లో ఆడాల్సిందే లేదంటే పాయింట్లు పోతాయ్ణ బంగ్లాదేశ్ కు వార్నింగ్!

**బంగ్లాదేశ్? అభ్యర్థనను తిరస్కరించిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్- ఇండియాలో మ్యాచ్?లు ఆడాల్సిందేనని వెల్లడి- లేదంటే పాయింట్లు కోల్పోతారని హెచ్చరిక**



బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీ20 వరల్డ్?కప్?లో తమ మ్యాచ్?లు భారత్? నుంచి శ్రీలంకకు షిఫ్ట్ చేయాలన్న అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తిరస్కరించినట్లు తెలిసింది. ఈ మేరకు మంగళవారం బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. షెడ్యూల్? ప్రకారమే భారత్?లో వరల్డ్?కప్? మ్యాచ్?లు ఆడాలని, లేదంటే పాయింట్లు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. భద్రతాపరమైన కారణాలు చూపిస్తూ, తమ జట్టు, భారత్?లో ఆడాల్సిన వరల్డ్?కప్ మ్యాచ్?లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి లేఖ రాసింది. అయితే ఆ అభ్యర్థననే ఐసీసీ తాజాగా తిరస్కరించినట్లు తెలిసింది.

## ఐసీసీకి ట్విస్ట్ లెటర్

వచ్చే నెలలో భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్?లో బంగ్లాదేశ్ తమ గ్రూప్ దశ మ్యాచ్?లన్నీ భారత్?లోనే ఆడాల్సి ఉంది. అయితే ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్?ను బీసీసీఐ ఆదేశాల మేరకు రీసెంట్?గా కేకేఆర్ జట్టు నుంచి వదిలేయడంతో ఇరు దేశాల మధ్య వివాదం ముదిరింది. ఎలాంటి వివరణ లేకుండా తమ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్?ను ఐపీఎల్? నుంచి తప్పించడంతో బంగ్లా ఈ నిర్ణయం తీసుకుంది. తమ క్రికెట్ జట్టును భారత్?కు పంపబోమని బంగ్లా క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది.

## వివాదాల వేళ స్క్వాడ్ అనౌన్స్?మెంట్

ఈ వివాదాల మధ్యే బంగ్లాదేశ్ ప్రపంచకప్?నకు తమ జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన బృందం పొట్టి కప్పు టోర్నీలో పాల్గొననున్నట్లు ప్రకటన చేసింది. ఈ జట్టుకు లిట్టన్? దాస్_ప్టెన్?గా వ్యవహరించనున్నాడు. ఇందులో ముస్తాఫిజుర్ రహమాన్? కూడా చోటు దక్కించుకున్నాడు.

## భారత ప్రజెంటేటర్? తొలగింపు- నిజమెంత?

ప్రస్తుతం బంగ్లాలో దేశవాళీ టోర్నీ బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ కొనసాగుతోంది. ఈ లీగ్?లో భారత్‌కు చెందిన రిధిమా పాఠక్ ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే భారత్- బంగ్లాదేశ్ వివాదాల నేపథ్యంలో రిధిమాను కామెంటరీ ప్యానెల్ నుంచి తొలగించారని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై రిధిమా స్వయంగా క్లారిటీ ఇచ్చారు. తనను తొలగించారని వస్తున్న వార్తలన్నీ అవాస్తవానేనని అన్నారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో తానే స్వయంగా ప్యానెల్? నుంచి తప్పుకున్నట్లు క్లారిటీ ఇచ్చారు. 'బంగ్లా ప్రీమియర్ లీగ్ నుంచి నన్ను తొలగించారు అనే ప్రచారం జరుగుతోంది. అయితే అందులో ఎలాంటి నిజం లేదు. బీపీఎల్ నుంచి వైదొలగాలని నేనే వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకున్నాను. నాకు దేశమే ముఖ్యం. తర్వాతే ఇంకేదైనా. నిజాయతీ, గౌరవం, అభిరుచితో కొన్ని సంవత్సరాలుగా క్రికెట్‌కు సేవ చేసే అవకాశం నాకు లభించింది. దాన్ని మాత్రం కొనసాగిస్తాను. నాకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు' అని రిధిమా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## వరల్డ్?కప్?నకు బంగ్లాదేశ్ జట్టు

లిట్టన్ కుమార్ దాస్_(ప్టెన్), మహ్మద్ సైఫ్ హసన్ (వైస్_ప్టెన్), తాంజిద్ హసన్, మహ్మద్ పర్వేజ్ హొస్సేన్ ఎమోన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హొస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షేక్ మెహిదీ హసన్, రిషాద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, తాంజిమ్ హసన్ షకీబ్, తస్కిన్ అహ్మద్, ఎమ్?డీ సైఫుద్దీన్, షరీఫుల్ ఇస్లాం

# జోన్ జీరో ఫిట్‌నెస్ వ్యాయామాల్లో కొత్త ట్రెండ్! బెనిఫిట్స్ ఇవే..

**హెల్త్ అండ్ ఫిట్‌నెస్ కోసం ఏం చేయాలోనని ఆలోచిస్తున్నారా? డోంట్ వర్రీ.. 'జోన్ జీరో ట్రెండ్ణ ఫాలో అయిపోండి. దీని కోసం మీరు గ్రౌండ్‌కో, జిమ్‌కో వెళ్లాల్సిన అవసరం లేదు.**

జోన్ జీరో ఫిట్‌నెస్.. వ్యాయామాల్లో కొత్త ట్రెండ్! బెనిఫిట్స్ ఇవే..



ఉరుకులూ పరుగుల జీవితంలో మీకు వ్యాయామం చేసే సమయం ఉండటం లేదా? హెల్త్ అండ్ ఫిట్‌నెస్ కోసం ఏం చేయాలోనని ఆలోచిస్తున్నారా? డోంట్ వర్రీ.. 'జోన్ జీరో ట్రెండ్ణ ఫాలో అయిపోండి. ప్రస్తుతం చాలామంది దీనిని అనుసరిస్తున్నారు. విషయం ఏమిటంటే ఈ తరహా వ్యాయామం కోసం మీరు గ్రౌండ్‌కో, జిమ్‌కో వెళ్లాల్సిన అవసరం లేదు. వందల మీటర్లు పరుగెత్తాల్సిన అవసరం కూడా లేదు. జస్ట్ నిలబడటం, స్ట్రెచింగ్ చేయడం, సాధారణ కదలికల ద్వారానే అవసరమైన వ్యాయామం పూర్తి చేయడం ఇందులో భాగం. అంటే ఇది సాధారణ వ్యాయామంలా కాకుండా తక్కువ ఇంటెన్సిటీ యాక్టివిటీస్‌పై ఆధారపడుతుంది. ఇది గరిష్ఠ హార్ట్ రేట్‌లో 50% లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండే శారీరక కదలికలకు దోహదం చేస్తూ, శరీరానికి చెమటలు పట్టకుండానే ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని నిపుణులు అంటున్నారు.

## కదలికలే ప్రధానం!

జోన్ జీరో వ్యాయామం అంటే వాకింగ్ కంటే కూడా తక్కువ స్థాయిలో ఉండే జోన్ అని చెప్పవచ్చు. ఇది రోజువారీ సాధారణ కదలికలను ప్రోత్సహిస్తుంది. ఎక్కువ శ్రమ పడకుండా, ఇంటెన్స్ ఫీలింగ్ లేకుండా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజువారీ రొటీన్‌లో భాగంగా సులభంగా చేర్చుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఉదాహరణకు సాధారణ నడక లేదా (స్ట్రోలింగ్(ాఅస్త్రష్ట్ర ఝశ్రీఎఅఅస్త్ర శీతీ ర్‌తీశీశ్రీశ్రీఱఅస్త్ర), వాకిట్లోనే వాకింగ్ చేయడం, షాపింగ్‌కి నడుచుకుంటూ వెళ్లిరావడం, బట్టలు ఉతకడం, ఇండ్లు సర్దడం, తుడవడం, చెట్లకు నీళ్లు పట్టడం, స్ట్రెచింగ్, లాండ్రీ చేస్తున్నప్పుడు స్క్వాట్స్ వంటి లైట్ యాక్టివిటీలన్నీ జోన్ జీరో కిందికే వస్తాయి. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి సహాయపడతాయి. వృద్ధులు, కండరాల బలహీనత కలిగినవారు కూడా జోన్ జీరో వ్యాయామాలు చేయడం చాలా సులభం.

## ప్రయోజనాలు

జోన్ జీరో ట్రెండ్ ఫాలో అవడంవల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపరుడుతుంది. ఒత్తిడి, ఆందోళనలు తగ్గుతాయి. అంతేకాకుండా ఈ వ్యాయామాలు బ్లడ్ షుగర్‌ను రెగ్యులేట్ చేసి, భోజనం తర్వాత గ్లూకోజ్ స్పైక్‌లను తగ్గించడం ద్వారా ఇన్సులిన్ సమస్యలకు చెక్ పెడతాయి. టైప్ 2 డయాబెటిస్ రిస్క్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.లాన్సెట్ రివ్యూ వంటి రీసెర్చ్ స్టడీలు సైతం జోన్ జీరో పరిధిలోకి వచ్చే రోజువారీ సాధారణ నడక కూడా ఎర్లీ డెత్ రిస్క్‌ను తగ్గిస్తుంది. వృద్ధులు, కండరాల బలహీనత కలిగినవారు కూడా ఈ వ్యాయామాలు చేయడం సులభం.

# వీబీజీ రామ్ జీ చట్టం2025 గ్రామ స్వరాజ్యానికి నిజమైన బలమిచ్చే చారిత్రాత్మక సంస్కరణ....

**బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్...**

హైదరాబాద్ **ఆకాంక్ష జనవరి 19:** వీబీజీ రామ్ జీ చట్టం2025 గ్రామ స్వరాజ్యానికి నిజమైన బలమిచ్చే చారిత్రాత్మక సంస్కరణ అని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌడ్వీబీజీ రామ్ జీ చట్టం2025 అనేది కేవలం మరో చట్టం కాదు. ఇది గ్రామ స్వరాజ్యానికి జీవం పోసే సంస్కరణ. అవినీతికి చెక్ పెట్టే వ్యవస్థ. ప్రజాధనం ప్రజల చేతుల్లోకే చేరేలా చేసే బలమైన మార్గం. ఈ చట్టం ద్వారా గ్రామాలు, సర్పంచులు, వార్డు మెంబర్లకు కలిగే లబ్ధి ఏమిటో ప్రతి ఒక్క గ్రామస్తుడికి తెలియాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12,700 గ్రామాలకు ఈ చట్టం ద్వారా వచ్చే మార్పు చేరాలని నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నానన్నారు.

## ఎంజిఎన్ఆర్ఈజిఏ పై ఖర్చు - నిజమైన గణాంకాలు :

ఎంజిఎన్ఆర్ఈజిఏ పథకం ప్రపంచంలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలలో ఒకటి. ఇప్పటివరకు ఈ పథకం మీద ఖర్చు చేసిన మొత్తం రూ. 11 లక్షల 53 వేల కోట్లు. అక్షరాలా చెప్పాలంటే- పదకొండు లక్షల యాభై మూడు వేల కోట్లు. మొత్తం ఖర్చులో యూపీఏ ప్రభుత్వ కాలంలో (10 సంవత్సరాలు) ఖర్చు చేసింది కేవలం రూ. 2 లక్షల 13 వేల కోట్లు మాత్రమే. కానీ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 8 లక్షల 53 వేల కోట్లు ఖర్చు చేసింది. ఇది మోదీ ప్రభుత్వ చిత్తశుద్ధికి స్పష్టమైన నిదర్శనం.

## కాంగ్రెస్ పాలనలో ఎంజిఎన్ఆర్ఈజిఏ గా లోపాల వాస్తవం

ఎంజిఎన్ఆర్ఈజిఏ పథకంలో ఉన్న లోపాలు దేశ ప్రజలకు కొత్తవి కావు. గ్రామాల్లో నివసించే ప్రతి ఒక్కరికీ ఇవి అనుభవంలోకి వచ్చిన విషయాలేనన్నారు.ఫేక్ జాబ్ కార్డులు, ఫేక్ వర్కులు, లెక్కలకందని భారీ అవినీతి ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో సాధారణంగా మారాయి. పేదల కోసం వచ్చిందని చెప్పిన మన్రేగా పథకం మధ్యవర్తుల చేతుల్లో పడింది, కాంట్రాక్టర్లకు లాభంగా మారింది, కానీ గ్రామాలకు మాత్రం శాశ్వత ప్రయోజనం దక్కలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మన్రేగాను కరప్షన్‌కు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మార్చిందన్నారు.

## 2014 తర్వాత మోదీ గారు తీసుకొచ్చిన కీలక సంస్కరణలు:

2014 తర్వాత పరిస్థితి పూర్తిగా మారింది. మోదీ గారు ఎంజిఎన్ఆర్ఈజిఏ లో సంస్కరణల దిశగా కీలక అడుగులు వేశారు. ఆధార్ సీడింగ్ ద్వారా ఒకే వ్యక్తికి పది జాబ్ కార్డులు అనే పరిస్థితికి చెక్ పెట్టారు. నకిలీ లబ్ధిదారులను వ్యవస్థ నుంచి తొలగించారు. బీటీ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మధ్యవర్తులను తొలగించి, కూలీ డబ్బులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరేలా చేశారు. ఈ మార్పులతో వ్యవస్థలో పారదర్శకత వచ్చింది, అవినీతికి బ్రేక్ పడింది, బాధ్యత అనే భావన ఏర్పడిందన్నారు.

## కానీ అసలు ప్రశ్న గ్రామాలకు నిజంగా ఏమి లభించింది?

దేశంలో సుమారు 2 లక్షల 60 వేల గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మన్రేగా కింద ఇప్పటివరకు ఖర్చు చేసిన రూ. 11 లక్షల 53 వేల కోట్లను గ్రామాల వారీగా లెక్కిస్తే ప్రతి గ్రామానికి సగటున రూ. 8 నుంచి 10 కోట్లు ఖర్చు చేసినట్టే.ఇప్పుడు ఒక నిజాయితీగల ప్రశ్న - ఏ గ్రామానికి వెళ్లినా ఈ డబ్బుతో నిర్మితమైన శాశ్వత పనులు కనిపిస్తున్నాయా?ఈ డబ్బుతో గ్రామాల్లో ఉండాల్సింది బలమైన ప్రభుత్వ భవనాలు, పక్కా రోడ్లు, సీసీ రోడ్లు, చెరువుల పునరుద్ధరణ, హరితహారం పేరుతో నిజమైన అడవుల నిర్మాణం. కానీ వాస్తవంగా జరిగినది ఏమిటంటే గుంటలు తీయడం, మళ్లీ పూడ్చడం, కొన్ని మొక్కలు నాటడం, కొద్ది నెలల్లో వాటి ఆచూకీ కూడా లేకపోవడం. శాశ్వత ఆస్తులు లేవు. తరతరాలకు ఉపయోగపడే పనులు లేవు. డబ్బు ఖర్చయిందిఢ కానీ అభివృద్ధి కనిపించలేదు.

## ఎంజిఎన్ఆర్ఈజిఏ లోని అసలు సమస్య :

ఎంజిఎన్ఆర్ఈజిఏ గా లో అసలు సమస్య డబ్బు ఖర్చు చేయడం కాదు. డబ్బుతో ఏమి సృష్టించాం అన్నదే అసలు ప్రశ్న. కాంగ్రెస్ పాలనలో మన్రేగా అంటే ఖర్చు + కరప్షన్ మాత్రమే. గ్రామ అభివృద్ధి మాత్రం జీరోగా మిగిలింది. ఈ 20 ఏళ్ల అనుభవం నుంచే మోదీ ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చింది డబ్బు ఖర్చుతో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తులు సృష్టించాలి. గ్రామ పంచాయతీలకు బాధ్యత ఇవ్వాలి, ప్రజలు ప్రశ్నించే హక్కు కల్పించాలన్నారు.

## అందుకే వీబీజీ రామ్ జీ చట్టం2025 అవసరం.

వీబీజీ రామ్ జీ చట్టం2025 యొక్క ఆత్మ ఇదే. ఉపాధి ఉత్పాదకత కలవాలి. డబ్బు బాధ్యత కలవాలి. గ్రామం అభివృద్ధి కలవాలి. అప్పుడే దేశం ముందుకు నడుస్తుంది. ఈ చట్టం గ్రామాలకు నిజమైన స్వయం నిర్ణయాధికారాన్ని ఇస్తుంది. ప్రజాధనం ప్రజల



పర్యవేక్షణలో ఖర్చయ్యే విధంగా వ్యవస్థను రూపొందిస్తుంది.ఈ డబ్బు సరిగ్గా ఉపయోగిస్తే - ఉదాహరణలుమన్రేగా పేరుతో ఖర్చు చేసిన రూ. 11 లక్షల 53 వేల కోట్లను ఉత్పాదక ఉపాధితో కలిపి, నిర్మాణాత్మకంగా వినియోగించి ఉంటే - దేశంలో 4 కోట్ల 60 లక్షల పక్కా ఇండ్లు నిర్మించి ఉండేవాళ్లం. 1 లక్ష 55 వేల కిలోమీటర్ల ఫోర్ లేన్ జాతీయ రహదారులు, 11 లక్షల 50 వేల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు వేసి ఉండేవాళ్లం. ప్రతి జిల్లాలో ఆధునిక సదుపాయాలతో 191 పడకల ఆసుపత్రులు, 2 లక్షల 30 వేల కార్పొరేట్ స్థాయి స్కూల్లు నిర్మించి ఉండేవాళ్లం. 11 కోట్ల ఎకరాలకు సాగునీటి సదుపాయం, 1 లక్ష 55 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లు, 2 లక్షల 80 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కూడా సాధ్యమయ్యేది.

## ఎంజిఎన్ఆర్ఈజిఏ మాటలు వేరు, వాస్తవం వేరు

ఈరోజు కొందరు నేతలు మన్రేగా మీద చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. కానీ వాస్తవం ఏంటంటే భారతదేశంలో మన్రేగా కింద 100 రోజులు ఉపాధి ఇవ్వాలన్న నిబంధన ఉన్నప్పటికీ, ఎక్కడా 50 రోజులు కూడా పూర్తిగా అమలుకాలేదు. ప్రత్యేకంగా తెలంగాణలో అయితే పరిస్థితి మరింత దారుణం. ఇక్కడ ఇప్పటివరకు ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద సగటున 28 రోజులకంటే ఎక్కువ ఉపాధి ఇవ్వలేకపోయారు. ఇది మాటలతో కాదు, గణాంకాలతో నిరూపితమైన వాస్తవం.

## కూలీ రేట్లలో రాష్ట్రాల మధ్య తేడా సీఎం రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి

బీజేపీ పాలించే హర్యానా రాష్ట్రంలో ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద రోజుకు రూ. 400 కూలీ ఇస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎందుకు కేవలం రూ. 307 మాత్రమే ఇస్తున్నారు? మీకు నిజంగా ఎంజిఎన్ఆర్ఈజిఏ మీద అంత ప్రేమ ఉంటే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.400 ఇస్తుంటే, తెలంగాణలో ఎందుకు తక్కువ ఇస్తున్నారు? దీనికి ముఖ్యమంత్రి గారు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. మోదీ తీసుకొచ్చిన మరో కీలక మార్పు - స్థిరమైన బడ్జెట్గతంలో బడ్జెట్ ఎంత వస్తుందో, ఎంత విడుదల చేస్తారో ఎవరికీ తెలియని పరిస్థితి ఉండేది. కానీ ప్రధాని నరేంద్ర మోదీ గారు ఆ అనిశ్చితికి ముగింపు పెట్టారు. ఈరోజు మన్రేగా కోసం నిర్ణీతమైన వార్షిక బడ్జెట్ ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం సుమారు రూ. 1 లక్ష 51 వేల కోట్లు కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది రైల్వే, విద్యా బడ్జెట్‌ల తరహాలో స్థిరత్వం తీసుకువచ్చిన చారిత్రాత్మక నిర్ణయం.

## కేంద్రంరాష్ట్రం వాటా నిజాలు ఇవే

ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా సుమారు రూ. 95 వేల కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. రాష్ట్రాల వాటా సుమారు 40 శాతం ఉంటుంది. యూపీఏ పాలనలో రూ. 1012 వేల కోట్లు ఇవ్వడానికే చేతులు ఎత్తేసిన కేంద్రం, ఈరోజు మోదీ గారి నాయకత్వంలో రూ. 95 వేల కోట్లకు పైగా ఇవ్వడానికి ముందుకొస్తోంది. ఒక్క రూపాయి కూడా తగ్గించకుండా కేంద్రం తన బాధ్యతను నిర్వర్తిస్తోంది.

## ఉపాధి రోజుల పెంపు మరో చారిత్రాత్మక నిర్ణయం

మోదీ గారి పాలనలో మన్రేగా కింద ఉపాధి రోజుల సంఖ్యను కూడా పెంచారు. సాధారణంగా ఉన్న 100 రోజుల ఉపాధిని 125 రోజుల వరకు పెంచారు. అటవీ ప్రాంతాల్లో అయితే 150 రోజుల వరకు ఉపాధి కల్పించే అవకాశం కల్పించారు. ఇది గ్రామీణ కూలీల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువచ్చే నిర్ణయం.

## గ్రామాల చేతుల్లోనే నిర్ణయం ఢిల్లీ కాదు, గ్రామసభే అధికారం

ఈరోజు దేశంలో సుమారు 2 లక్షల 60 వేల గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వార్షికంగా సుమారు రూ. 1 లక్ష 15 వేల కోట్లు గ్రామాలకు వెళ్తున్నాయి. పాపులేషన్‌ను బట్టి లెక్కిస్తే, ఒక్కో గ్రామానికి సంవత్సరానికి సగటున రూ. 50 లక్షలు వచ్చే అవకాశం ఉంది. ఐదు సంవత్సరాల్లో ఇది రూ. 2 కోట్ల 50 లక్షలు అవుతుంది.ముఖ్యంగా ఈ డబ్బుపై నిర్ణయం తీసేది ఢిల్లీ కాదు గ్రామసభ. సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లే ఈ డబ్బును ఎలా వినియోగించాలో నిర్ణయిస్తారు.

## వికసిత్ పంచాయత్ మోదీ గారి విజన్

మోదీ గారు స్పష్టంగా చెప్పారు - కేంద్రం నిధులు పంపిస్తుంది. వికసిత్ భారత్ -2047 కి అనుగుణంగా వికసిత్ పంచాయత్ ప్రణాళిక రూపొందించండి.ఐదు సంవత్సరాల ప్రణాళిక వేసుకోండి. గ్రామంలో రోడ్డు లేకపోతే రోడ్డు వేయండి. సీసీ రోడ్లు లేకపోతే సీసీ రోడ్లు వేయండి. పంట కాలువలు లేకపోతే కాలువలు తవ్వండి. చెరువులు నిర్మించండి. ఫిష్ పాండ్స్ ఏర్పాటు చేయండి. కామన్ షెడ్స్, పౌల్ట్రీ షెడ్స్, పశువుల కొట్టాలు నిర్మించండి. చేతివృత్తుల కార్మికులకు అవసరమైన భవనాలు నిర్మించండి. ఇదే వీబీజీ రామ్ జీ చట్టం2025 యొక్క అసలు ఆత్మ.

## వీబీజీ రామ్ జీ చట్టం2025 ప్రత్యేకతలు

వీబీజీ రామ్ జీ చట్టం2025 కింద విడుదలయ్యే నిధులను కేవలం నాలుగు ప్రధాన రంగాలకు మాత్రమే వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. అవి గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నీరు మరియు వ్యవసాయ రంగ బలోపేతం, పర్యావరణం మరియు క్లైమేట్‌కు సంబంధించిన పనులు, అలాగే స్థిరమైన మరియు శాశ్వత ఆస్తుల నిర్మాణం. ఈ పథకం ద్వారా ప్రతి గ్రామానికి సగటున రూ.50 లక్షల వరకు నిధులు వచ్చే అవకాశం ఉంది. ఈ నిధుల వినియోగంపై తుది నిర్ణయం గ్రామసభకే ఉంటుంది. సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు నిజమైన అధికారాలు కల్పిస్తూ, గ్రామాలకు శాశ్వత అభివృద్ధికి పునాదిగా ఈ చట్టం నిలుస్తోంది.

## ఈరోజు తెలంగాణలో రైతుల పరిస్థితి

ఈరోజు తెలంగాణలో రైతులు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. నాట్ల సమయంలో లేబర్ లభించడం లేదు. పత్తి ఏరటానికి బీహార్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి కూలీలను తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయం పీక్ సీజన్‌లో కూడా రైతులకు సరైన ఉపాధి హామీ లేకుండా పోయింది.

## మోదీ ప్రభుత్వం చేసిన మార్పు

ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని మోదీ ప్రభుత్వం వ్యవసాయం పీక్ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే స్పష్టమైన సూచన చేసింది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు సంవత్సరానికి కేవలం 28 రోజుల ఉపాధి హామీనే అమలు చేస్తోంది. ఇది రైతులపై జరిగిన స్పష్టమైన అన్యాయం కాదా అనే ప్రశ్న ప్రజల ముందుంది.

## కాంగ్రెస్ నాయకులకు బహిరంగ ఛాలెంజ్:

కాంగ్రెస్ నాయకులకు, ముఖ్యంగా ముఖ్యమంత్రి గారికి మరియు వ్యవసాయ శాఖ మంత్రికి నేను బహిరంగంగా ఛాలెంజ్ చేస్తున్నాను. జీరామ్ జీ పథకంపై ఓపెన్ డిబేట్ పెట్టండి. ప్రజల ముందు చర్చకు రండి. అప్పుడు మీరు ముఖం ఎక్కడ దాచుకోవాలో ప్రజలే మీకు చెబుతారు.

## గాంధీ పేరుతో రాజకీయ నాటకం:

ఈరోజు ప్రతి భారతీయుడి జేబులో ఉన్న నోటుపై గాంధీజీ చిత్రమే ఉంటుంది. గాంధీజీ గుండెల్లో ఉండాలి. కానీ కాంగ్రెస్ పార్టీ గాంధీ పేరును రాజకీయంగా ఖరాబు చేసింది. ఇందిరా గాంధీనా, రాజీవ్ గాంధీనా, రాహుల్ గాంధీనా, సోనియా గాంధీనా అనే కన్ఫ్యూషన్ ప్రజల్లో సృష్టించారు. అందుకే మోదీ గారు "గాంధీ" పేరుతో రాజకీయాలు చేయకుండా, పథకానికి పేరు మార్చి పని మీదే ఫోకస్ పెట్టారు.

## బీజేపీ 'డేంజర్' ఎవరికీ?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు "బీజేపీ బ్రిటిష్ వాళ్లకంటే డేంజర్" అని అన్నారు. నిజమే, బీజేపీ డేంజర్ ఎవరికంటే కుటుంబ పార్టీలకు డేంజర్, అవినీతి పార్టీలకు డేంజర్, మత రాజకీయాలు చేసే వారికి డేంజర్, భారతమాతను విమర్శించే వారికి డేంజర్, హిందూ దేవుళ్లను అవమానించే వారికి డేంజర్. చివరగా... ముఖ్యమంత్రి గారికి చిన్న వయసులోనే పెద్ద బాధ్యత వచ్చింది. దయచేసి దాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఒకసారి ఢిల్లీకి వెళ్లి "తాను ఆర్ఎస్ఎస్" అంటారు, మళ్లీ ఎర్రజెండా సభల్లో "తాను పెద్ద కమ్యూనిస్టును" అంటారు. ప్రజలు గమనిస్తున్నారు, గ్రామాలు గమనిస్తున్నాయి, రైతులు గమనిస్తున్నారు. జీరామ్ జీ పథకం గ్రామాలకు పండుగ. దాన్ని విమర్శించడం గ్రామాలపై దాడి చేయడమే. ఈ విషయాన్ని సర్పంచులకు, రైతులకు, గ్రామ వర్కర్స్‌కు చేరవేయాలని విన్నవిస్తున్నాను.ఈ మీడియా సమావేశంలో బూర నర్సయ్య గౌడ్ గారితో పాటు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవ లక్ష్మీనర్సయ్య , సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ మర్చిపోతున్నారా? - ప్రతీది గుర్తుపెట్టుకోవాలంటే నిపుణుల సలహాలివే!

**సరైన జీవన శైలి అలవర్చుకోవాలి - కొన్ని అలవాట్లతో మతిమరుపు తీవ్రత తగ్గిపోతుందట!**

'స్కూల్లో విన్న పాఠాలు ఇంటికొచ్చేలోపు మర్చిపోతారు. ఓ చోట పెట్టిన ఫోన్, ఇల్లాంతా వెతికినా ఎక్కడ పెట్టారో ఓ పట్టాన గుర్తుకురాదు. ఏమైనా తీసుకురావాలా అంటూ ఇంట్లో అడుగుతారు. తీరా మార్కెట్?కు వెళ్లాక చెప్పింది మర్చిపోయి మళ్లీ ఫోన్ చేసి అడుగుతారు'. ఇలాంటి అనుభవాలు చాలామందికి తరచూ ఎదురయ్యేవే. ఉన్నట్టుండి మెదడు మొద్దుబారటం, మనుషుల పేర్లు, ఉన్నట్టుండి వస్తువులు మరచిపోవటం చూస్తూనే ఉంటాం. ఈ పరిస్థితికి వయసుతో సంబంధం లేదు. చిన్న,పెద్ద అనే తేడా లేకుండా అందరిలోను కనిపిస్తూనే ఉంటుంది. దీంతో చాలామంది అప్పుడే మతిమరుపు వచ్చేసిందా? డిమెన్షియా, అల్జీమర్స్ దాడి చేస్తున్నాయా? అని కలవరపడుతుంటారు. ఇలాంటి పరిస్థితిలో మెదడు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం! అప్పుడప్పుడూ మరచిపోవటానికి ఒత్తిడి, విశ్రాంతి కొరవడటం, నిద్రలేమి, మద్యం తాగటం వంటివి దారితీస్తుంటాయంటున్నారు నిపుణులు. అకస్మాత్తుగా, ఏదైనా కడుపు నిండా తిన్న తర్వాత రక్తసరఫరా మెదడు నుంచి జీర్ణాశయానికి మళ్లటంతోనూ ఇలా జరగొచ్చు. ముఖ్యంగా, దగ్గు మందులు, అలర్జీ తగ్గించేవి, కండరాలను వదులు చేసేవి, కొన్ని రకాల నొప్పి మాత్రల వంటివీ మరపు తెచ్చిపెట్టొచ్చట. ఇంకా హార్మోన్ల మార్పులు. శరీరంలోని దాదాపు అన్ని అవయవాలు, ముఖ్యంగా మెదడు సమర్థంగా పనిచేయటానికి థైరాయిడ్ హార్మోన్లు ముఖ్యం. వీటి లోపం అల్జీమర్స్ తెచ్చిపెట్టొచ్చు. థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయకపోతే బరువు పెరగటం, మలబద్ధకం, నిస్సత్తువ, చర్మం పొడిబారటం వంటి లక్షణాలూ కనిపిస్తాయి. మహిళల్లో నెలసరి నిలిచినప్పుడు, గర్భం ధరించినప్పుడు ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల మధ్య సమతుల్యత లోపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో కొద్ది నెలల పాటు మతిమరుపుతో ఇబ్బంది పడుతుంటారు. ఇది తాత్కాలికంగా ఉంటుంది. కొద్ది రోజులకు అదే కుదురుకుంటుంది. విటమిన్ 'ఇ' లోపంతో ఆరోగ్య సమస్యలు ఎలా ఉంటాయో తెలుసా? - ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచిదంటున్న నిపుణులు! ఆయా సందర్భాలు, ఘటనలను నిశితంగా పరిశీలిస్తే తాత్కాలిక మతిమరుపు ఎందుకొచ్చిందనేది చాలామంది తమకు తామే గుర్తించగలరు. తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవటం, జబ్బులు రావటం, తలకు దెబ్బలు తగలటం, ఎక్కువగా మద్యం సేవించడం వంటివి దీనికి దారితీస్తున్నట్టు ఝఎశీఝశ్రీఱఅఱ



అధ్యయనం పేర్కొంది. ఇలా మతిమరుపు లక్షణాలు విడవకుండా వేధిస్తున్నా వెంటనే కంగారు పడాల్సిన పనిలేదంటున్నారు నిపుణులు. అల్జీమర్స్, డిమెన్షియా, మానసిక సమస్యేమో అని చింతించటానికి బదులు ముందుగా కొన్ని పరీక్షలు చేయించుకోవటం మంచిదట. రక్తంలో విటమిన్ బి, థైరాయిడ్, ఐరన్ వంటి పరీక్షలు చేయించుకోవాలి. లక్షణాలు తీవ్రమవుతున్నా లేదా ఎక్కువవుతున్నా మెదడు సీటీ స్కాన్, ఎంఆర్ఐ పరీక్షలు అవసరమవుతాయి.

## డిమెన్షియా హెచ్చరిస్తుంది :

తీవ్ర మతిమరపును తెచ్చిపెట్టే డిమెన్షియా(ఱవఎవఅ్ఱఆ) తీరే వేరు. ఇది కొన్ని ముందస్తు హెచ్చరిక సంకేతాలు ఇస్తుంటుంది. మామూలుగా ఇందులో మతిమరపు తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా, ఇటీవలి సంఘటనలను మర్చిపోతామని ఔశీతీశ్రీ ఎఝశ్రీష్ట్ర ాతీస్త్రుఱఅఱఓ్‌అశీఅ (ఔసూ) అధ్యయనం పేర్కొంది. దీర్ఘకాలిక ప్రణాళికలు వేసుకోలేకపోవటం, అంచెలంచెలుగా ఆలోచించి తేలికగా పరిష్కరించగల సమస్యల విషయంలోనూ ఇబ్బంది పడటం కనిపిస్తుంటాయంటున్నారు నిపుణులు. రోజూ చేసే, తెలిసిన పనులు కూడా చేయటానికీ ఇబ్బంది పడతామట. టైం, తేదీలు గుర్తించటంలోనూ తికమక పడుతుంటారు. కొంతమంది ఇంట్లో వారితో కూడా కలవటానికీ వెనకాడటం చూస్తుంటాం. దిగులు, నిరాశ, ఆందోళన, చిరాకు, కోపం వంటివీ తలెత్తొచ్చు. ఇలాంటి లక్షణాలను చాలా వరకూ కుటుంబ సభ్యులే గుర్తుపడుతుంటారు. ఇలాంటివి గమనిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించటం మేలు. మతిమరపు రావటానికి సరిదిద్దుకోదగిన కారణం ఉన్నట్టు తేలితే తగు చికిత్స తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

## మెదడు ఆరోగ్యంపై దృష్టి :

వయసు మీద పడుతున్నకొద్దీ కొంత జ్ఞాపక శక్తి తగ్గటం, ఎంతో కొంత మతిమరపు రావడం సర్వసాధారణం. కాబట్టి, మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం తప్పనిసరంటున్నారు నిపుణులు. డయాబెటిస్, హైబీపీ, అధిక కొలెస్ట్రాల్ వంటివి అదుపులో ఉంచుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం తినాలి. విటమిన్ డి, క్యాల్షియం లోపం ఉంటే భర్తీ చేసుకోవాలి. వయసు పెరుగుతున్న కొద్దీ బి విటమిన్లను సంగ్రహించుకునే శక్తి తక్కువగా ఉంటుంది. ఎందుకంటే, మెట్‌ఫార్మిన్ వంటి మందులతోనూ ఇలా జరగొచ్చు. కాబట్టి, విటమిన్ బి ఎక్కువగా ఉండే ఆహారం, సప్లిమెంట్స్ తీసుకోవాలి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాల వల్ల మంచి ఫలితం ఉంటుంది. రోజుకు కనీసం అరగంట పాటు వ్యాయామం, శారీరక శ్రమ చేయాలి. దీంతో మెదడుకు తగినంత రక్తం సరఫరా అందడంతో పాటు కండరాల నుంచి మేలు చేసే రసాయనాలు విడుదల అవుతాయి. దీంతో మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఈ క్రమంలో రోజుకు 7 వేల అడుగుల నడిస్తే మరణ ముప్పు 47 శాతం తగ్గుతుందని లాన్సెట్ నివేదిక వెల్లడించింది. నడక వల్ల మతిమరుపు 38 శాతం, కుంగుబాటు 22 శాతం మేర తగ్గుతుందని తెలిపింది. పుస్తకాలు చదవటం, పజిల్స్ పూరించటం, నలుగురితో కలవటం, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవటం వంటి పనులతో మెదడు చురుకుగా ఉంటుంది. రాత్రిపూట 7 నుంచి 8 గంటల సేపు నిద్రించాలి. దీనివల్ల మెదడుకు తగినంత విశ్రాంతి లభించి, పునరుత్తేజితమవుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళన మేధాశక్తిని గణనీయంగా దెబ్బతీస్తుంది. కాబట్టి, దీన్ని అదుపులో ఉంచుకోవాలి. మనం మార్చటానికి వీల్లేని పరిస్థితుల గురించి అదే పనిగా బాధపడటం, ఆలోచించటం మానెయ్యాలి. శ్వాస మీద ధ్యాస పెట్టి చేసే ధ్యానం, ప్రాణాయామం లాంటివి మనసు తేలిక పడటానికి సహాయపడతాయి. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com